www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
గురువారం
# వెలుతురు
రంగారెడ్డి। 02, మే 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 343, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV
NEWS

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర




- రిజర్వేషన్ల రద్దుకూ కుట్రలు
- పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా
- కెసిఆర్ బెదిరింపులకే లొంగలేదు
- గుజరాత్ వాళ్లకు లొంగుతానా
- జగిత్యాల జనజాతర సభలో మోడీపై రేవంత్ నిప్పులు

**జగిత్యాల,మే1(వెలుతురు):** దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు.

దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెట్టారని ఆరోపించారు. కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ న్యాయం చేయాలని చూస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ 400 వందల సీట్లు అంటుందని ఆరోపించారు. ప్రశ్నించినందుకు తనపై మోదీ అమిత్ షా కుట్ర చేశారని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ తనపై కేసు పెట్టిందని తెలిపారు. ఈడీ, సీబీఐతో పాటు ఢిల్లీ పోలీసులు తమని భయపెట్టాలని చూస్తున్నారని, గతంలో కేసీఆర్ నూ ఇలాగే భయపడితే జనం బుద్ధి చెప్పారని అన్నారు. ఢిల్లీలో పోలీసులు, సీబీఐ ఉండొచ్చని తన దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని తెలిపారు. తనను అరెస్టు చేయడానికి మీకు పీఎం పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొదటిసారి సీఎం అయ్యాను పీఎంకు గౌరవం ఇస్తానని వెల్లడించారు. మెట్రో రైలు, మూసీ ప్రక్షాలనకు నిధులు ఇవ్వండని అడిగితే అణా పైసా ఇవ్వలేదని, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు


మిగతా..2లో

## తనను బెదరించడానికే కేసులు

- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్,మే1(వెలుతురు):** భాజపా కుట్రను తిప్పి కొట్టేందుకు కచ్చితంగా పోరాడుతానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తాము రిజర్వేషన్లు పెంచాలని భావిస్తుంటే.. భాజపా రిజర్వేషన్లు తొలగించాలని చూస్తోందని సిఎం ధ్వజమెత్తారు. ఈ ఎన్నికలు రాజ్యాంగాన్ని మార్చాలా? మార్చకూడదా? అనే అంశంపై మాత్రమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈసారి భాజపాకు వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడతాయి. రిజర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండని పసిలుపునిచ్చారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగంపై సమీక్షించాలని 2000 సంవత్సరంలో వాజ్‌పేయీ ప్రధానిగా

మిగతా..2లో



## అయోధ్యరాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి

- ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముర్ము

**అయోధ్య,మే1(వెలుతురు):** అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘరీ దేవాలయాన్ని వెళ్లి.. హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. సాయంత్రం సూర్య మహా హారతి

మిగతా..2లో




## బాంబు బెదిరింపుతో ఉలిక్కిపడ్డ ఢిల్లీ స్కూళ్లు

- వెంటనే సెలవులు ప్రకటించి విద్యార్థలను పంపివేత
- అప్రమత్తమైన ప్రభుత్వం..బెదిరింపులపై ఆరా

**న్యూఢిల్లీ,మే1(వెలుతురు):** బాంబు బెదిరింపుతో దేశ రాజధానిలో 60కిపైగా పాఠశాలలు వణికిపోయాయి. దీంతో అన్ని బడులకు సెలవులు ప్రకటించి.. విద్యార్థులను ఇళ్లకు పంపించివేశారు. ఢిల్లీ, నోయిడా ప్రాంతాల్లో పదుల సంఖ్యలో స్కూళ్లకు ఏకకాలంలో బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. 60కిపైగా పాఠశాలలకు ఈ మెయిల్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు దిగారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు పిల్లలను తీసుకెళ్లారు. విద్యార్థులు వెళ్లిన తరువాత అన్ని బడుల్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు చేసింది. తొలుత షాలిమార్ గార్డెన్‌లోని కాన్వెంట్ పాఠశాలకు ఉదయం 7 గంటలకు మెయిల్ వచ్చింది. పాఠశాల యాజమాన్యం వెంటనే పోలీసులకు ఫోన్ చేసింది. వారు వచ్చి పాఠశాలను తనిఖీ చేసినా..

మిగతా..2లో



## కాంగ్రెస్ గూటికి ఇంద్రకరణ్‌రెడ్డి

- కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ

**నిర్మల్, మే 1 (వెలుతురు):** మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం తన రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పంపారు. అనంతరం గాంధీభవన్‌లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు.

మిగతా..2లో



## కెసిఆర్‌కు ఇసి షాక్

- ఎన్నికల ప్రచారంపై 48 గంటల నిషేధం
- కాంగ్రెస్‌పై అభ్యంతర వ్యాఖ్యలు చేశారని ఇసికి అందిన ఫిర్యాదు
- అధికారులు తెలంగాణ మాండలికాన్ని అర్థం చేసుకోలేకపోయారని కెసిఆర్ వివరణ
- సంతృప్తి చెందని ఎన్నికల సంఘం.. అమలులోకి వచ్చిన నిషేధం

**హైదరాబాద్, మే1(వెలుతురు):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. ఆయన రెండ్రోజు ల పాటు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలని ఆదేశించింది. ఈ బ్యాన్ ఆయనపై బుధవారం రాత్రి 8 గంటల నుంచి ఉంటుందని స్పష్టం చేసింది. సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పా ర్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యా ఖ్యలు చేసినందుకు గానూ ఆయనపై ఈ నిషేధం విధించినట్లుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. సిరిసిల్లలో ఏప్రిల్ 5న కెసిఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌తో పాటు, తమ పార్టీ నేతల ను ఉద్దేశించి అభ్యంతరకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్‌నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో వెల్లడించారు. దాంతో ఇసి విచారణ చేపట్టింది. అనంతరం కెసిఆర్ నుంచి వివరణ కూడా సేకరించింది. స్థానిక అధికారులు తెలంగాణ మాండలికాన్ని పూర్తి స్థాయిలో అర్థం చేసుకోలేకపోయారని కెసిఆర్ వివరణ ఇచ్చారు. దీనిపై ఎన్నికల సంఘం సంతృప్తి చెందలేదు.

మిగతా..2లో

## లోక్‌సభ ఎన్నికల బరిలో 525 పోటీ

- సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది
- ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ
- ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి

**హైదరాబాద్, మే1(వెలుతురు):** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యిందని, ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు.



అభ్యర్థుల సంఖ్య దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర

మిగతా..2లో



## తెలంగాణలో 12 పక్కా

- కష్టపడితే మరో మూడు స్థానాలు గెలిచే చాన్స్..
- రాష్ట్రంలో భవిష్యత్తు బీజేపీదే
- పార్టీ ముఖ్యనేతలతో అమిత్ షా ..
- ప్రచారం మరింత ఉధృతం చేయాలని ఆదేశం
- ఈ నెల 8, 10 తేదీల్లో రాష్ట్రంలో మోదీ ప్రచారం

**హైదరాబాద్, మే 1 (వెలుతురు):** తెలంగాణలో బీజేపీ 12 సీట్లు ఖాయంగా గెలుచుకోబోతోందని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మరో మూడు స్థానాల్లో గట్టి పోటీ ఉందని, స్థానిక నాయకత్వం కష్టపడితే వాటిలో కూడా అద్భుతం జరుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీకి ఆదరణ అనూహ్య స్థాయిలో పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తు బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త, తన కుటుంబంతోపాటు మరో మూడు కుటుంబాలను ప్రభావితం చేసేలా కష్టపడి పనిచేయాలని సూచించారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, కన్వీనర్లు, జిల్లా అధ్యక్షులతో అమిత్ షా సమావేశమయ్యారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ప్రచార సరళిని సమీక్షించారు. ఎన్నికలకు మరో పదిరోజుల గడువు మాత్రమే ఉన్న నేపథ్యంలో ప్రచారం మరింత ఉధృతంగా కొనసాగించాలని ఆదేశించారు. డబుల్ డిజిట్ స్థానాలు కైవసం చేసుకోవడంలో భాగంగా అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్.. పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా ప్రచార సరళిని సమీక్షించారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ, ఈ నెల 8, 10వ తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్‌కి మద్దతుగా ఈ నెల 8న

మిగతా..2లో





## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హైకోర్టు నోటీసులు

- కడియం శ్రీహరి, తెల్లం బాలరాజులకు హైకోర్టు నోటీసులు
- తదుపరి విచారణ జూన్ 5కు వాయిదా

**హైదరాబాద్,మే1(వెలుతురు):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి..

మిగతా..2లో

## లోక్‌సభ ఎన్నికల బరిలో
# 525 పోటీ

**మొదటిపేజీ తరువాయి..**

బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశారని.. దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల
# హైకోర్టు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..**

అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది నవంబర్ చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కానీ తాను బీఆర్ఎస్ తరపున ఎన్నికల బరిలో నిలబడడం లేదంటూ.. అందుకు కారణాలు వివరిస్తూ.. కేసీఆర్‌కు ఆమె లేఖ రాసింది. అనంతరం కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. మరోవైపు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు సైతం ఆ పార్టీ రాజీనామా చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేపథ్యంలో ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గెలిచి.. మరో పార్టీలోకి వెళ్లడంతో.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర విభజన వేళ... అంటే 2014 ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో కేసీఆర్ అధికారాన్ని చేపట్టారు. ఆ క్రమంలో ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలు పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను సైతం తన కారు పార్టీలోకి తీసుకోవడం గమనార్హం.

# కెసిఆర్‌కు ఇసి షాక్

మొదటిపేజీ తరువాయి..

దీంతో ఎన్నికల కోడ్‌ను కెసిఆర్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. మే 1న రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు కెసిఆర్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేయొద్దని స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయంతో బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు అంటే శుక్రవారం రాత్రి 8 గంటల వరకు ఆయన ప్రచారంపై నిషేధం వర్తిస్తుంది.

### నిషేధంపై ఎన్నికల సంఘం వివరణ

కెసిఆర్ ఇచ్చిన వివరణపై ఇసి సంతృప్తిని చెందలే దు. సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో కెసిఆర్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఇసి స్పష్టపర్చింది. గతంలోనూ ఎన్నికల సమయంలో కెసిఆర్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. పార్టీ అధినేతగా, స్టార్ క్యాంపెయినర్‌గా కెసిఆర్ ఎన్నికల నియమావళిని పాటించి ఇతర నేతలకు ఆదర్శంగా నిలవాలని సూచించింది. అందుకే 48 గంటల పాటు బహిరంగసభలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, మీడియాతో మాట్లాడరాదని నిషేధం విధించింది.

ఈ నిషేధ ఆదేశాలు బుధవారం రాత్రి ఎనిమిది గంటల నుంచి 48 గంటల పాటు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ 48 గంటలు ప్రచారానికి దూరంగా ఉండాలని ఆదేశించింది.

### ఇక్కడి భాషా మాండలికం ఢిల్లీ వాళ్లకు ఏం తెలుసు? : కెసిఆర్

తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఇసి తీసుకున్న చర్యలపై కెసిఆర్ స్పందించారు. తన మాటలను ఎన్నికల అధికారులు సరిగా అర్థం చేసుకోలేదని.. ఇక్కడి భాషా మాండలికం ఢిల్లీలోని ఎన్నికల అధికారులకు అర్థం కాలేదన్నారు. కాంగ్రెస్ నేతలు కావాలనే ఈ ఫిర్యాదు చేశారన్నారు.

తాను మాట్లాడిన మాటల్లో నుంచి కొన్ని వ్యాఖ్యలను ఎం పిక చేసుకొని వాటిపైనే ఫిర్యాదు చేశారని అన్నారు. తన వ్యాఖ్యలను ఇంగ్లిషులోకి తర్జుమా చేయడం సరికాదన్నారు. తాను సి రిసిల్లలో కాంగ్రెస్ విధానాలు, హామీల అమల్లో ఫెయిల్యూర్‌నే ప్రస్తావించాన న్నారు. తన మాటలను కాంగ్రెస్ నేతలు వక్రీకరించి ఎన్నికల సంఘానికి సమర్పించారని కెసిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

### ఇదెక్కడి అరాచకం? తెలంగాణ ఆవాజ్ కేసీఆర్ గొంతుపైనే నిషేధమా? : కేటీఆర్ ధ్వజం

ఏకంగా తెలంగాణ అవాజ్ కెసిఆర్ గొంతుపైనే నిషేధ మా? అంటూ ఇదెక్కడి అ రాచకం అంటూ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మోడీ విద్వేష వ్యాఖ్యలు ఇసికి వినిపించలేదా? మోడీ ప్రసంగాలపై వేల ఫిర్యాదులు వచ్చినా చర్యల్లేవు అంటూ ధ్వజమెత్తారు. రేవంత్ బూ తులు ఇసికి ప్రవచనాల్లాగా అనిపించాయా? వి రుచుకుపడ్డారు. బడే భాయ్, చోటే భాయ్ కలిసి చేసిన కుట్ర కాదా? ఇది అంటూ ఎక్స్ వేదికగా కెటిఆర్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. కెసిఆర్ పోరుబాట కార్యక్రమం చూసి ఎందుకు కాం గ్రెస్, బిజెపి వాళ్లు వణికిపోతున్నారని ప్రశ్నించారు. అందుకే మీ అహంకారానికి, సంస్థాగత దుర్వినియోగానికి తెలంగాణ ప్రజలు తగిన సమాధానం చెబుతారన్నారు.

# కాంగ్రెస్ గూటికి ఇంద్రకరణ్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేతిలో ఓటమిపాలైనప్పటి నుంచి బీఆర్ఎసతో అల్లోల అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.

రెండు నెలల నుంచి కాంగ్రెసలో చేరేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఆయన చేరికను స్థానిక డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుతో పాటు పలువురు సీనియర్ నేతలు బలంగా వ్యతిరేకించారు. దీంతో ఒక సందర్భంలో ఇంద్రకరణ్‌ను పార్టీలో చేర్చుకోబోమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు సైతం ప్రకటించారు. కాగా, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా చేరికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో అల్లోలకు మార్గం సుగమమైంది. ఆయనతోపాటు సంచార జాతుల నాయకుడు వెన్నెల అశోక్ కూడా కాంగ్రెసలో చేరారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి, మధు యాష్కీ సమక్షంలో వనస్థలిపురం బీజేపీ కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి హస్తం గూటికి చేరారు.



# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

మొదటిపేజీ తరువాయి..

అదనంగా అడిగితే ఇయ్యలేదని విమర్శించారు. పార్లమెంట్ లో మోదీ తెలంగాణను అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమన్నారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని అన్నారు. ప్రజలపై స్వారీ చేసేందుకు బిజెపి రెడీగా ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసులతో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లయినా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య ఈ ఎన్నికల్లో పోటీ జరుగుతోందని అన్నారు.. ప్రెస్ మీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు అని రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు రెండు రోజుల క్రితం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ చేశారు. మే 1వ తేదీన హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై రేవంత్‌రెడ్డి మరోసారి మోదీ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పోలీసులతో తనను భయపెడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కేసులు పెట్టినా తాను లొంగలేదని.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లొంగబోనని స్పష్టం చేశారు. కేసీఆర్ జైలుకు పంపినా భయ పడలేదని అన్నారు. మోదీ కనుసన్నల్లో ఈడీ, సీబీఐ ఉండొచ్చని.. కానీ తనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. తమ ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రద్దు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ముక్తా భారత్ అంటే తెలంగాణను అవమానించడమేనని చెప్పారు. బీజేపీ బండారం త్వరలోనే బయట పెడుతానని హెచ్చరించారు. ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపిగా గెలిపించాలని కోరారు. జనజాతర సభలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తనను బెదరించడానికే కేసులు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నప్పుడు ఓ గెజిట్ ఇచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ ప్రసంగం ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. రాష్ట్రపతి ప్రసంగం సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉంది. దీనిపై ఆధారాలతో సహా నేను వాదిస్తున్నానని వెల్లడించారు. మూడింట రెండొంతులు మెజారిటీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలనుకుం టున్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్‌ను వేశారు. 2002లో వెంకటాచలయ్య కమిషన్ స్పష్టమైన నివేదిక ఇచ్చింది. రాజ్యాంగాన్ని ఎలా సవరించాలో వెంకటాచలయ్య కమిషన్ నివేదిక ఇచ్చింది. అప్పుడు ఇచ్చిన నివేదిక ఇప్పుడు అందుబాటులో లేదు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బీజేపీకి లేకుండా పోయిందని అన్నారు. క్రమంగా ఒక్కో రాష్ట్రంలో బీజేపీ బలవంతంగా అధికారంలోకి వచ్చిందని.. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే వాటిని పడగొట్టి దాదాపు 8 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. నా వాదనలపై సరైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉందన్నారు. అందుకే భాజపా ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐ, దిల్లీ పోలీసులను వాడుకుంటోందని దుయ్యబట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్లు సరికాదని 2015లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎన్‌జీ వైద్య పత్రికల్లో వ్యాసాలు రాశారు. ఆయన రాసినట్టే 2025 నాటికి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా ప్రయత్నిస్తోంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరించాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. రిజర్వేషన్ల రద్దు కోసమే భాజపా 400 సీట్లు కావాలని చూస్తోంది. దేశాన్ని హిందూదేశంగా ప్రకటించాలనేది ఆర్ఎస్ఎస్ మౌలిక సిద్ధాంతం. ఎస్సీలకు సమానత్వం, హక్కులు లేని హిందూ రాష్ట్రం కావాలని ఆర్ఎస్ఎస్ రెండో సర్‌సంఘ్ చాలక్ గోల్వాల్కర్ రాశారు. దురదృష్టవశాత్తూ దళితులకు కూడా సమాన హక్కులు ఇచ్చారని రాశారు. పదేళ్ల తర్వాత రిజర్వేషన్లు 2015లో తొలగించా లని సూచించారు. ఆయన చెప్పిన గడువు దగ్గరికి వచ్చింది కాబట్టి ఇప్పుడు రద్దుకు యత్నిస్తున్నారు. గత లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారని సిఎం రేవంత్ గుర్తు చేశారు. మండల్ కమిషన్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసినప్పుడు భాజపా నిరసన ఉద్యమం చేసింది. బీసీ రిజర్వేషన్లు సమ్మతమేనని 9 మంది సభ్యుల సుప్రీం ధర్మాసనం తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ రాబోయే వందేళ్లలో చేయాల్సిన లక్ష్యాల కోసం పని చేస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. దేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని, రిజర్వేషన్లు తొలగించాలని ప్రాధాన్యంగా పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిబుల్ తలాక్, పౌర సవరణ చట్టం, యూనిఫాం సివిల్ కోడ్ అన్నీ ఆర్ఎస్ఎస్ విధానాలు అని రేవంత్ రెడ్డి అన్నారు. 17వ లోక్ సభలో ఇవన్నీ మోదీ సాధించారని.. రాబోయే 18వ లోక్ సభలో రిజర్వేషన్లను రద్దు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ప్లాన్ వేస్తున్నారని ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా మాట్లాడినట్లుగా ఓ వీడియో వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి మూడింట రెండింతులు మెజారిటీ వస్తే దేశంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. తన వాదనలపై సరైన వివరణ ఇచ్చు కోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉందని డిమాండ్ చేశారు. ఎవరో సోషల్ మీడియాలో అమిత్ షా వీడియో వైరల్ అయితే.. తనను ఆ నేరం ఎందుకు నెడుతున్నారని ప్రశ్నించారు. నన్ను ఎందుకు బాధ్యుడ్ని చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని హోం మంత్రిత్వ శాఖ సీరియస్ అయి.. నా మీద సీరియస్ అయింది. ఆగమేఘాల మీద దేశ భద్రతకు ఏదో ముప్పు వచ్చినట్లుగా నాకు నోటీసులు ఇచ్చింది. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టింది. నన్ను విచారణకు రావాలని బలవంతం చేస్తున్నారు. ఢిల్లీ పోలీసులు కేంద్ర హోంశాఖ పరిధిలో పని చేస్తుంటారు కాబట్టి, వారినే నన్ను వేధించడానికి ఎంచుకున్నారు. రాష్ట్రాల పరిధిలోని పోలీసులు ఆ రాష్ట్ర ప్రభుత్వం కింద పని చేస్తుంటారు. వాళ్ల ముందు లొంగిపోతానని ఈ దిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావట్లేదు. మోదీ, అమిత్ షా నన్ను బెదిరించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో
# మెజార్టీ సీట్లు గెలుస్తాం

### బిజెపికి పెరుగుతున్న ప్రజామద్దతు
### కాచిగూడ ప్రచారంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే1(వెలుతురు): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలిచేది బీజేపీనే అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ప్రజా మద్ధతు రోజురోజుకీ పెరుగు తోందన్నారు. సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తున్న ఆయన.. బుధవారంనాడు కాచిగూడలో గల్లీగల్లీ తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో రేవంత్, కేసీఆర్ తొండాట ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. చీప్ ట్రిక్స్‌తో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ మాటలను ఇప్పుడు తెలంగాణ ప్రజలు నమ్మడం లేదన్నారు. దేశానికి సంబంధించిన ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకోరన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, మోదీకే ఓటు వేస్తామని రాష్ట్రంలోని చాలా గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని అన్నారు. సెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. మోసపూరితమైన ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ బండారాన్ని ప్రజలు గమనించారని, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజల వద్దకు వెళ్తున్న నాయకులను నిలదీస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలపై అడిగితే తాను మాట్లాడలేనని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. దొంగ వీడియోలతో బీజేపీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఓడిపోతామని భయంతో కాంగ్రెస్ ఈ విధంగా నీచానికి దిగజారిందని మండిపడ్డారు. దళిత, గిరిజన, బీసీలతోపాటు అగ్రవర్ణాల పేదల గురించి ఎలాంటి అవాకులు చెవాకులు పేలినా సహించేది లేదని హెచ్చరించారు.

# రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం...

### నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు రంజిత్‌రెడ్డి...
### భారస వీడి కాంగ్రెస్ లో చేరిన ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి...!!
### సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక...!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్): ఓ ప్రజాప్రతినిధిగా మనసులో ఎలాంటికపటం లేని స్వభావం గల వ్యక్తి...నిత్యం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు రంజిత్‌రెడ్డి అని వారి గెలుపు కోసం ఆయనకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ విడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్,మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిలా ఆధ్వర్యంలో సీఎం



రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని,రాజకీయాలకు అతీతంగా పనిచేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నా ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపు కోసం నా సంపూర్ణ మద్దతు ఆయనకే ఉంటుందన్నారు.రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.బీఆర్ఎస్ పార్టీతో నాకు ఇలాంటి వివాదాలు లేవని అందరి సహాయ సహకారాలతోనే మా గ్రామం అభివృద్ధి చేసుకుందామని చెప్పారు.రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

# కార్నర్ మీటింగ్‌ని విజయవంతం చేయాలి

### - టీపీసీసీ రాష్ట సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి

సిద్ధిపేట టౌన్, వెలుతురు మే 01: సిద్ధిపేట పట్టణంలో మే నెల 2న జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో. కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి టీపీసీసీ సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా జిల్లాలోని నాయకులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు పార్లమెంట్ ఎన్నికల్లో భాంగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని సిద్ధిపేట పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉందని అన్నారు. సిద్ధిపేట నియోజవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు



కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సిద్ధిపేట కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రజలకు శుభ సందేశం ఇవ్వనున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెల్లిందని అన్నారు. పదేళ్లు కేంద్రంలో ఉన్న బిజెపి ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని మతం పేరిట వస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కోపంగా మార్చిన బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు తోడుదొంగలని ఆ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రావడం ఖాయమని అన్నారు. కవిత జైలు నుంచి విడుదల చేయించేందుకే బిజెపితో బిఆర్ఎస్ పార్టీ కుమ్మక్కు అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే కేంద్రంలో అధికారంలోకి వస్తుందా అని అన్నారు. గెలిచిన ఎంపీ సీట్లను మోది కాళ్ళ కింద బేరం పెట్టి కవితను జైలు నుంచి విడిపించేందుకే కేసీఆర్ కుట్ర పడుతున్నారని అన్నారు రైతులు పేదల కడుపు కొట్టిన వెంకటరామిరెడ్డికి ఓట్లు అడిగే కనీస అర్హత లేదని అన్నారు ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి చందు హుస్సేన్ దిలీప్ కుమార్ వెంకట్ విరరెడ్డి ప్రకాష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయోధ్యరాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైలు సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైలు సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని.. ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే అయోధ్య నిర్మాణం తరవాత సందర్శించిన వారిలో ముర్ము తొలి రాష్ట్రపతిగా చరిత్ర కెక్కారు.

# బాంబు బెదిరింపుతో ఉలిక్కిపడ్డ ఢిల్లీ స్కూళ్లు

మొదటిపేజీ తరువాయి..

బాంబు లభ్యం కాలేదు. అలా 60కిపైగా పాఠశాలలకు బెదిరింపు కాల్స్ వెళ్లాయి. ఒకే వ్యక్తి అన్ని పాఠశాలలకు మెయిల్స్ పంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అతన్ని పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. డీసీపీ అపూర్వ గుప్తా మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి అనేక పాఠశాలలకు మెయిల్స్ వెళ్లాయి. అన్ని మెయిళ్ల సారాంశం ఒకటేనని.. పాఠశాలలో బాంబు పెట్టినట్లు అందులో ఉందని తెలిపారు. ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి మాట్లాడుతూ.. విద్యార్థులు, తల్లిదండ్రులు కంగారు పడాల్సిన అవసరం లేదని.. బడుల్లో బాంబును గుర్తించలేదని తెలిపారు. అవసరమైన చోట పాఠశాలల అధికారులు తల్లిదండ్రులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. ఈ మెయిల్ పంపడానికి ఉపయోగించిన ఐపీ అడ్రస్ సర్వర్ విదేశాల్లో(రష్యా) ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వీలైనంత త్వరలో నిందితుడి వివరాలు తెలుసుకుంటామని చెబుతున్నారు. బాంబు బెదిరింపు కారణంగా ఢిల్లీలోని వివిధ పాఠశాలల్లో జరగాల్సిన పరీక్షలు నిలిచిపోయాయి. వాయిదా పడిన పరీక్షల షెడ్యూల్‌ని త్వరలో వెల్లడిస్తామని పాఠశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి.

# తెలంగాణలో 12 పక్కా

**మొదటిపేజీ తరువాయి..**

వేములవాడలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అనంతరం వరంగల్‌లో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. 10న మహబూబ్‌నగర్‌లో, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.





# ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించండి.

**తుంగతుర్తి వెలుతురు మే 01:**
లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి లోక్ సభ నియోజక వర్గం పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రోడ్ షోలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక



ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు,టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, నియోజక వర్గ కో ఆర్డినేటర్ సామ అభిషేక్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాల లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ ,సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పీచ్ హైలెట్స్....**

తమ్ముడు కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించండి. ఎమ్మెల్యే మందుల సామేల్ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తిలో అభివృద్ధిని పరిగెత్తిస్తారు.
అధికారాన్ని అడ్డం పెట్టుకొని కెసిఆర్ కుటుంబంతో పాటు, జగదీశ్వర్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అవినీతికి పాల్పడి వేలకోట్లు, లక్షల కోట్లు దోచుకున్నది వాస్తవం కాదా...
మద్యం కుంభకోణంలో కేసీఆర్ బిడ్డ జైలుకి పోయింది వాస్తవం కాదా...
అదేవిధంగా జగదీశ్వర్ రెడ్డితో సహా అందరూ జైలుకెళ్లడం ఖాయం.
తెలంగాణ ఉద్యమం కంటే ముందు కిరాయి ఇంట్లో ఉన్న జగదీశ్వర్ రెడ్డి కి వేలకోట్లకు అధిపతి ఎలా అయ్యాడని ప్రశ్నించారు.
జిల్లాలో ఇసుక దందతో మొదలు పెడితే కలెక్టర్ భవన నిర్మాణం వరకు అవినీతికి పాల్పడలేదా...
అక్రమ ఆస్తులు సంపాదించిన జగదీశ్వర్ రెడ్డిని జైల్లో వేయడం సమంజసమా కాదా.. తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుంది.

**భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కామెంట్స్ ....**

తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు 9 లక్షల కోట్ల అప్పు చేశాడు.
అప్పు తీసుకొచ్చి ఏం చేశావో చెప్పమంటే సమాధానం లేదు. కాళేశ్వరం కట్టి కమిషన్లు తీసుకొని లక్షల కోట్లు దోచుకున్నారు.
డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని ఇవ్వలేదు.
పేదలందరికీ పెన్షన్ అందలేదు. ఏ ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వలేదు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 150 రోజులు గడిచే సమయానికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లు ఉచిత విద్యుత్, వచ్చే ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాము.
2014లో కేసీఆర్ పెట్టిన ఎంపీ అభ్యర్థి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశాడు.? ఒక్కసారి అవకాశం ఇవ్వండి, ఆశీర్వదించండి. మే 13న జరిగే ఎన్నికలలో భారీ మెజారిటీతో నన్ను గెలిపించండి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సూచనలతో మన ఎమ్మెల్యే సామేల్ గారితో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా.

# పార్లమెంట్లో మీ గొంతుకనైత

## కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో నన్ను పార్లమెంట్ పంపించండి

## భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**రాజాపేట వెలుతురు మే 01:**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పార్లమెంటు పరిధిలోని రాజాపేట్ లో రోడ్ షోలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ , బ్లాక్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పీచ్..**

గత ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నను ఏ విధంగానైతే మెజారిటీతో గెలిపించిరో అదే స్ఫూర్తితో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కూడా నాకు మెజారిటీ ఇచ్చి గెలిపించగలరు.
అదే కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి పార్లమెంట్ పంపించండి పార్లమెంట్లో మీ గొంతుక నైత
తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు 9 లక్షల కోట్ల అప్పు చేశాడు.
అప్పు తీసుకొచ్చి ఏం చేశావో చెప్పమంటే సమాధానం లేదు. కాళేశ్వరం



కట్టి కమిషన్లు తీసుకొని లక్షల కోట్లు దోచుకున్నారు.
డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని ఇవ్వలేదు.
పేదలందరికీ పెన్షన్ అందలేదు. ఏ ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వలేదు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 150 రోజులు గడిచే సమయానికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లు ఉచిత విద్యుత్, వచ్చే ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాము.





ఒక్కసారి అవకాశం ఇవ్వండి, ఆశీర్వదించండి. మే 13 న జరిగే ఎన్నికలలో భారీ మెజారిటీతో నన్ను గెలిపించండి ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారితో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా..

# శేరిలింగంపల్లి గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డా...

**పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం....**

**భారీ మెజారిటీతో గెలిపించుకుందాం : శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం శాయ శక్తుల నాయకులు కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీ భవానిపురం కాలనీ మరియు పలు కాలనీలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అరికెపూడి గాంధీ కలిసి ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడపకి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలిపారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించి బీసీ లకు పెద్ద పీట వేశారని అన్నారు. అందరూ కలిసి కట్టుగా సమిష్టి కృషితో పని చేసి అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న 6 గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్య కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుందన్నారు. మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య



విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.





# బండి సంజయ్‌ని కలిసిన బ్రిడ్జి జేఏసీ నాయకులు

- మైలారం నుండి కరీంనగర్ వరకు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించిన బండి సంజయ్.
- 80 గ్రామాల ప్రజలకు దూర భారం తగ్గుతుంది.
- బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్

**గన్నేరువరం, వెలుతురు,మే 01:**
మండలం లోని మైలారం గ్రామ శివారు నుండి కరీంనగర్ కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాల ప్రజలకు దూర భారం తగ్గుతుందన్నారు. మూడు మండలాల ప్రజల సౌకర్యం కొరకు లోకసభ ఎన్నికలు ముగియగానే బ్రిడ్జి ఏర్పాటు చేపడతామని ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్రూవల్ ఇవ్వలేదని అప్రూవల్ ఇస్తే బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వాళ్ళమని బండి సంజయ్ తెలిపారని అన్నారు.
ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఉపాధ్యక్షులు పుల్లెల జగన్ ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, భామండ్ల రవీందర్, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, గుండా వెంకటేష్, ఘర్షకుర్తి ప్రవీణ్, దొగ్గల వెంకటేష్,మాసం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణకై చికాగో అమరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్ (వెలుతురు న్యూస్):**
29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై కార్మిక చట్టాల పరిరక్షణ కై చికాగో అమరుల పోరాట స్ఫూర్తి తో బిజెపిని ఓడించి , దేశాన్ని రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకుందాం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. మే డే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రామడుగు మండలం దేశారాజుపల్లి, లక్ష్మీపుర్, రామడుగు, గోపాలరావుపేట తదితర గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగురవేశారు.
ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ పాలనలో దేశాభివృద్ధి వందల సంవత్సరాలు వెనక్కు వెళ్ళిందని ,కుల,మత విద్వేశాలు పెచ్చరిల్లాయని ,మైనారిటీలు,దళితులపై అమానుష దాడులు పెరిగాయని అన్నారు.
దేశంలోదారిద్యం తాండవిస్తోందనీ, సోదరభావం దెబ్బ తింటోందని ,ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు జైల్లో పెట్టి వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దేశ సార్వభౌమాధికారాన్ని సామ్రాజ్యవాద దేశాలకు మోడీ తాకట్టు పెడుతున్నాడని,దేశ సమగ్రత,ప్రజాస్వామ్యం,రాజ్యాంగాలను అపహాస్యం చేస్తున్నాడని అన్నారు.బిజెపి వ్యతిరేకులను దేశ ద్రోహులుగా చిత్రిస్తూ వారిపై దేశ ద్రోహ కేసులు బనాయించి వేధిస్తున్నారన్నారు.
విదేశాలలో ఉన్న నల్లదనం తీసుకువచ్చి ప్రతి భారతీయుడికి 15 లక్షలు పంచుతానన్న మోడీ మాటలు నీటి మాటలుగా మిగిలిపోయాయని దుయ్యబట్టారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీ కరణ పేరుతో బడా పెట్టుబడిదారులకు కారు చౌకగా మోడీ అమ్మి వేస్తునాడని,రుణ మాఫీ





పేరుతో ప్రజా ధనాన్ని దోపిడీదారులైన పెట్టుబడిదారులకు దారా దత్తం చేసి దేశ ప్రజలను పేదవారిగా మార్చివేస్తున్నాడనీ అన్నారు.
కేంద్రం లోని బిజెపి-మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధిని,దేశ సమగ్రతను నాశనం చేస్తోందని అన్నారు. ఆ రోజు కార్మిక లోకం అమెరికా నగరం "' హే"' మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మిక సంఘాలు మార్కెట్లో జరిపిన నిరసన ప్రదర్శనల సందర్భంగా ఎనిమిది గంటల పని దినాల కోసం కదం తొక్కిన కార్మికుల పై పెట్టుబడి దారులు వారి గుండాలు, ఆర్మీ పోలీసులు జరిపిన దాడిలో తుపాకి తూట పడి చనిపోయిన వారి రక్తంతో తడిపి ఎగిరేసినజెండాతో మే అమెరికా ప్రభుత్వం దిగివచ్చి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసిన రోజే మే డే గా చికాగో అమరవీరుల మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ భారతదేశంలో పెట్టుబడిదారుల పాలనను అంతం చేసి, ఎర్రకోట పై ఎర్రజెండను ఎగరవేయటమే కార్మిక వర్గం యొక్క ప్రధాన కర్తవ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక శ్రేయస్సు కోసం హక్కుల సాధన కోసం, చట్టాలను పరిరక్షణ కోసం, పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటలు కొనసాగించాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గిడిశాల తిరుపతి గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్ నాయకులు ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి, నాంపెల్లి,శంకరయ్య,మ్యాక స్వామి,నర్సయ్య, మల్లయ్య,శ్రీనివాస్, రాజయ్య, కనుకయ్య గంగవ్వ, రాజవ్వ, దుర్గవ్వ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు..

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇస్తామన్నా గ్యారెంటీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ కి ఓటు అడిగే నైతిక హక్కు లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో 5000 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే మాధవరం





కృష్ణారావు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలించిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాల ఫలితమే నేడు ఓల్డ్ బోయిన్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు వేలాదిగా వచ్చి భారీ ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన పదేళ్లలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలు, నియోజకవర్గంలో ఒక వైపు ఫ్లై ఓవర్లు ,మరోవైపు రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసి ఇంటింటికి మంచినీటి అందించిన ఘనత కేసీఅర్ ప్రభుత్వంనికే దక్కుతుంది అన్నారు. ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి చేయడం పట్లనే అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి 70 వేల పైచిలుకు ఓట్లతో గెలిచిందన్నారు. గత నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రజల పట్ల పోరాడే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, నరేందర్ గౌడ్, ఇజాజ్, కర్రే లావణ్య జంగయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## కరెంట్, సాగునీటిపైనే బిఆర్ఎస్ ఆశలు!

లోక్సభ ఎన్నికల్లోనూ కెసిఆర్ పాపులర్ పథకాలు మరోమారు ప్రచారాంశం అవుతున్నాయి. రాజకీయ విమర్శలతో పాటు పథకాల పనితీరు ముందుకు వస్తున్నాయి. ఇందులో నిరంతర విద్యుత్, రైతుబంధు, కాళేశ్వరం నీల్లు అంటూ కెసిఆర్ తన ప్రచారంలో ప్రదానంగా ప్రస్తావిస్తున్నారు. ఇవే ఓట్లు సాధిస్తాయని, కాంగ్రెస్, బిజెపిలను దెబ్బతీస్తాయన్న ధీమాలో కెసిఆర్ ఉన్నారు. అందుకే ప్రధానంగా 24 గంటలు కరంట్ అందించిన తీరును ఆయన బాగా ముందుకు తెస్తున్నారు. తాను అధికారంలో ఉండగా ఇచ్చిన కరెంట్ను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నదని కెసిఆర్తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు బాగా ప్రచారం చేస్తున్నారు. కరెంట్, రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లతో రైతులను ఆకట్టుకునేలా ప్రచారం సాగిస్తున్నారు. గతంలో ఎండాకాలంలో ఊరూరా కరెంట్ ఇచ్చిన విషయాన్ని బాగా ఫోకస్ చేస్తురు. ఇప్పటికే ట్రాన్స్కో కూడా ఎక్కడా లోటుపాట్లు లేకుండా విద్యుత్ సరఫరాలో ముందున్నది. ప్రధానంగా ఈ నాలుగు మాసాల్లో కాంగ్రెస్ కూడా విద్యుత్ సమస్యను అధిగమించి పనిచేస్తోంది. గతంలో ఇచ్చిన మాదిరిగానే సరఫరా చేస్తున్నారు. అయితే దానిని కాదని కెసిఆర్ కరెంట్ కోతలు అంటూ ఈ మధ్య ట్వీట్లు చేస్తున్నారు. ఎందుకంటే కరెంట్ వెతలతో నానా కష్టాలు పడ్డ సామాన్యులకు, రైతులకు, పారిశ్రామికవేత్తలకు నిరంతర విద్యుత్ అలవాటయ్యింది. కరెంట్ లేదు..రాదు అన్న ఆలోచన లేకుండా చేసిన ఘనత కెసిఆర్దే. తెలంగాణ ఏర్పడ్డ తరవాత సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని నిరంతర విద్యుత్కు పెద్దపీట వేశారనే చెప్పాలి. ఇలాంటి నిర్ణయాలతో తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. అందుకే కరెంట్ కోతలు, ధాన్యం కొనుగోళ్లు, సాగు,తాగునీటి సమస్యలను ప్రధానంగా తమ ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు ఈ విషయాల్లో కాంగ్రెస్ను దోషిగా నిలబెట్టాలని చూస్తున్నారు. అలాగే ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు పాలనా వికేంద్రీకరణలో ఇదో మైలురాయిగా కెసిఆర్ చెబుతున్నారు. జిల్లాలను మారుస్తామని సిఎం రేవంత్ గతంలోనే ప్రకటించారు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. అయితే అడ్డదిడ్డంగా జిల్లాల ఏర్పాటు జరిగిందని అసెంబ్లీ సాక్షిగా సాఇఎం రేవంత్ ప్రస్తావించారు.

అందుకే కాంగ్రెస్పై ఎదురుదాడికి అవసరమైన ఎజెండాను ఎత్తుకున్నారు. ప్రధానంగా కెసిఆర్ ఇప్పుడు రైతుల ఎజెండాను భుజానకి ఎత్తుకున్నారు. రైతుబంధుతో పాపులర్ అయిన కెసిఆర్ ఇప్పుడు వారినే నమ్ముకున్నారు. అలాగే వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన వారినే ఓటు బ్యాంక్గా గ్రహించారు. ఇందులో భాగంగానే భారతదేశంలోనే గొప్ప రైతులు, ధనవంతులైన రైతులు, ధనవంతులైన యాదవులు ఎక్కడ ఉన్నారంటే.. తెలంగాణ రాష్ట్రంలోనే అని చెప్పుకునేలా చేశానని అంటులన్నారు. దళితులు, గిరిజనుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. దళితబంధు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీస్తున్నారు. దేశంలోనే అతి ఎక్కువ సమయంలో ఆర్థికప్రగతి సాధించాం.. అతికొద్ది సమయంలోనే ఇవన్నీ సాధించుకున్నాం. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా కెసిఆర్ కలల ప్రాజెక్టులు. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఇలాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లామని చెబుతున్నారు. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేక చతికిల పడిందని అన్నారు. ఇక రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నట్లుగా నాటి ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎక్కడా లబ్దిదారులకు అవి అందలేదు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని ప్రచారం చేస్తున్నారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టిందని మాజీమంత్రిలు కూడా అంటున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి పేదలకు వరంగా నిలిచాయని, తులం బంగారం జోడించి ఇస్తామన్నా ఇవ్వడం లేదన్నారు. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ అయ్యిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. మొక్కల పెంపకం పెద్ద ఉద్యమంగా సాగింది. నిరంతర విద్యుత్,నీటి సరఫరా, ఎరువులు విత్తనాలు అందచేత, పెట్టుబడి సాయం కింద ఎకరాకు 8వేలు అందచేసే కార్యక్రమం, రైతులకు బీమా పథకం..ఇవన్నీ కూడా అద్భుతాలు గానే చూడాలన్నారు.

కెజి టూ పిజిలో భాగంగా గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో అపురూపమైన ఘట్టంగా చెప్పుకోవాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే మొండి ధైర్యం కెసిఆర్దని నిరూపించారని అన్నారు. తను చేపట్టిన పని విజయవంతంగా పూర్తి చేయడమే తప్ప వెనుదిరిగి చూడని ధృడచిత్తం కెసిఆర్కే సొందం. ఈ ఎంపి ఎన్నికల్లో కనీసం 12సీట్లు గెలవాలి ఢిల్లీలో పాగా వేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

# నేతన్నపై ఎందుకీ కక్ష?



సిరిసిల్ల అంటేనే వలసలకు కేరాఫ్ అడ్రస్, ఆత్మహత్యలకు చిరునామా. పాపం.. ఉమ్మడి పాలనలో ఇదీ సిరిసిల్ల నేతన్నల పరిస్థితి. నాడు సిరిసిల్ల కాస్తా ఉరిసిల్లగా మారిపోయింది. నాటి పాలకులు నేతన్నలను కేవలం ఓటు బ్యాంకుగానే చూడటంతో సాంచల సప్పుడు కనుమరుగైంది. సరిగ్గా అలాంటి పరిస్థితులే రాష్ట్రంలో మళ్లీ పునరావృతమవుతున్నాయి. నాలుగు నెలల కాంగ్రెస్ పాలన నేతన్నల బతుకులను అలకల్లోలం చేస్తున్నది.

వలస పాలనలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నేతన్నల బతుకులకు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ ఊపిరులూదింది. స్థానిక ఎమ్మెల్యే, అప్పటి మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో నేతన్నల వెతలు దూరమయ్యాయి. ఉరిశాలగా మారిన సిరిసిల్ల సిరుల సిల్లగా మారింది. అందుకే గత రెండు దశాబ్దాలుగా సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కేటీఆర్ వెన్నంటే నిలుస్తున్నారు. స్వపరిపాలనలో చేనేత పరిశ్రమ కోసం ప్రత్యేకంగా బడ్జెట్ను కేటాయించిన కేసీఆర్ సర్కార్ రాయితీలతో పాటు నేత కార్మికులకు పింఛన్లు కూడా మంజూరు చేసింది. బతుకమ్మ చీరల తయారీ కోసం ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు శాశ్వత ఉపాధిని కల్పించింది. దీంతో సిరిసిల్ల మరో షోలాపూర్గా రూపుదిద్దుకున్నది. వలసలు పోయిన చేనేత కార్మికులు సిరిసిల్లకు వాపస్ వచ్చిండ్రు. వర్కర్ టూ ఓనర్ పథకానికి శ్రీకారం చుట్టిన కేసీఆర్ ప్రభుత్వం ప్రతి కార్మికుడికి షెడ్డుతో పాటు నాలుగు అత్యాధునిక మరమగ్గాలనూ అందించింది. రూ.174.65 కోట్లతో 64 ఎకరాల్లో నిర్మించిన అపెరల్ పార్క్లో 10 వేల మందికి ఉపాధి కల్పించేలా సకల వసతులను కల్పించింది.

రాజీవ్ విద్యామిషన్, సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాలకు సంబంధించిన వస్త్రాలు గతంలో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయ్యేవి. రాష్ట్రం ఏర్పాటయ్యాక ఆ ఆర్డర్లను కూడా రాష్ట్రంలోని నేతన్నలకే ఇచ్చింది కేసీఆర్ సర్కార్. దీంతో కార్మికులకు చేతినిండా పని దొరికింది. మగ్గాల ఆధునికీకరణ, రుణాల మాఫీ, మార్కెట్తో అనుసంధానం వంటి ఆల్రౌండ్ అప్రోచ్తో ముందుకుసాగింది. వీటితో పాటు బతుకమ్మ చీరలు, రంజాన్, క్రిస్మస్ కానుకల్లో ఇచ్చే వస్త్రాల ఆర్డర్లు కూడా అందడంతో సిరిసిల్ల కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ఆ మహాయజ్ఞం ఎన్నో గొప్ప ఫలితాలనిచ్చింది.

కానీ, చేతినిండా పనులతో కళకళలాడిన నేతన్నలు ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మళ్లీ కరువును ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి పాలనలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో మళ్లీ అలాంటి విపత్కర పరిస్థితినే చవిచూస్తున్నది. అబద్ధపు హామీల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ చేనేత కార్మికులను పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లను నిలిపివేసి నేతన్నల బతుకులను రోడ్డుకీడ్చింది.

ఫలితంగా నేతన్నల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యక్తిగత కక్షలు తీర్చుకునేందుకు చేనేత కార్మికులను పావులుగా వాడుకోవాలని చూడటం సరికాదు. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే అవమానించేలా మాట్లాడటం సిగ్గుచేటు.

పదేండ్ల పాటు ప్రజ్వరిల్లిన వస్త్ర పరిశ్రమ చుట్టూ మళ్లీ అంధకారం అలుముకుంటున్నది. చేనేత పరిశ్రమ, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ సర్కారు ఇకనైనా తన తీరును మార్చుకోవాలి. భేషజాలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన కార్యక్రమాలను యథావిధిగా కొనసాగించాలి. దీంతోపాటు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

చేనేత కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ పెద్దలు కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారు. తమిళనాడు, సూరత్కు ఆర్డర్లు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు వార్తలు వెలువడుతుండటమే అందుకు నిదర్శనం. నేతన్నల సంక్షోభాన్ని రాజకీయ కోణంలో కాకుండా పేద, బడుగు, బలహీనవర్గాలైన నేతన్నల కోణంలో చూడాలి. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. తద్వారా నేతన్నల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలే సరైన సమయంలో, సరైన రీతిలో బుద్ధి చెప్తారు.

# మోదీ మాటలకు గ్యారెంటీ ఏది?

పదేండ్ల మోదీ సర్కార్ పాలనను చూస్తే.. దయనీయమైన మన దేశ ప్రస్థానం కండ్ల ముందే సాక్షాత్కరిస్తుంది. 'సబ్ కా సాత్- సబ్ కా వికాస్', 'అమృతకాలం' వంటి మోదీ గ్యారెంటీల బూటకపు నినాదాల వాస్తవాలు మనకు కనిపిస్తాయి. మోదీ పాలనలో భారతీయ ప్రజల జీవన ప్రమాణాలు, సామాజిక భద్రత, ఉపాధి, వేతనాలు, ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి. బీజేపీ సర్కార్ అవలంబించిన నయా ఉదారవాద విధానాలు దేశాన్ని తీవ్రమైన సామాజిక, ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

PM Modi దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో దేశంలో నిరుద్యోగిత రేటు పెరిగింది. అన్నమో రామచంద్రా అంటూ అలమటించే సంఖ్య విపరీతంగా పెరిగింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం.. ఆకలి సూచీలో 125 దేశాల్లో మన దేశం 111వ స్థానంలో నిలవడమే అందుకు నిదర్శనం. అయితే దేశంలో ఉన్న అనేక ప్రధాన సమస్యలు చర్చకు రాకుండా ప్రజలను మతం మత్తులో ముంచుతున్నది బీజేపీ. రాష్ట్రాల హక్కులను హరించివేస్తున్నది. సమాఖ్యవాదానికి తిలోదకాలు ఇచ్చింది. ఏకస్వామ్య విధానానికి బాటలు వేస్తున్నది. వ్యవస్థలను మారుస్తూ నియంతృత్వ పోకడలను కొనసాగిస్తున్నది. కుల నిర్మూలన అనే రాజ్యాంగ లక్ష్యానికి బదులు అసమానతల కుల వ్యవస్థ స్థిరీకరణకు పూనుకుంటున్నది.

పదేండ్ల మోదీ పాలనలో దేశంలో పేదరికం మరింతగా పెరిగింది. సంపన్నుల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. మోదీ మిత్రులు అంబానీ, అదానీ ప్రపంచ కుబేరులుగా మారిపోయారు. 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ.. కార్పొరేట్ సంస్థల ఎదుగుదలకు తోడ్పడ్డారు. ప్రతిఫలంగా మోదీ రుణం తీర్చుకోవడానికి గుజరాతీ కార్పొరేట్ సంస్థలు ఆయనను ప్రధానిని చేయటంలో సహకరించాయి. అందుకే ప్రజల సొమ్ముతో నిర్మించిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్క కలం పోటుతో ప్రైవేట్ కంపెనీలకు బీజేపీ సర్కార్ అప్పగించేసింది.

బ్యాంకులను ముంచి విదేశాలకు పారిపోయిన వారిలో అత్యధికులు గుజరాతీ వ్యాపారులే. వారు దోచుకున్నదంతా ప్రజాధనమే. బ్యాంకు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయినవారిని



ఎక్కడున్నా పట్టుకొస్తామని ప్రగల్భాలు పలికిన మోదీ ఈ పదేండ్లలో ఏం సాధించారో అందరికీ తెలుసు. పైగా బ్యాంకులపై ఒత్తిడి తీసుకొచ్చి వారి రుణాలను మాఫీ చేశారు. గత పదేండ్లలో మోదీ ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలు చెల్లించాల్సిన రూ.15 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇదంతా ప్రజల సొమ్ము కాదా?

అంతే కాదు, గత పదేండ్లలో కార్పొరేట్ సంస్థలకు రూ.55 లక్షల కోట్ల పన్ను రాయితీలను కూడా ప్రభుత్వం ఇచ్చింది. తాజా బడ్జెట్లో కార్పొరేట్ కంపెనీలపై పన్నును 33 శాతం నుంచి 25 శాతానికి తగ్గించింది. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇలాంటి ఆర్థిక విధానాలను సమర్థించే కొందరు కుహనా మేధావులు.. సంక్షేమ కార్యక్రమాలను తప్పుబడుతుండటం విడ్డూరం.దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికడతామని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని 2014లో మోదీ హామీ ఇచ్చారు. కానీ, మోదీ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉదాహరణకు గ్యాస్ సిలిండర్ ధర 2014లో రూ.410 ఉండగా.. ప్రస్తుతం రూ.906 చేరింది. నిజానికి సిలిండర్ ధరలు రూ.1200ను తాకాయి. ఎన్నికల సమయం కావడంతో తాత్కాలిక ఉపశమనం లభించింది. ఎన్నికల తర్వాత వడ్డీతో సహా మరోసారి ధరాఘాతం తప్పదు.

ప్రధాని నోటి నుంచి వెలువడే ప్రతి మాట విలువైనది. కానీ, మన ప్రధాని గత పదేండ్లలో మాట్లాడినన్ని అబద్ధాలు మరో దేశాధినేత మాట్లాడి ఉండరు. తాజాగా రాజస్థాన్లో ఎన్నికల ర్యాలీలో.. 'కాంగ్రెస్ గెలిస్తే మీ సంపదను ముస్లింలకు పంచేస్తుంది. తల్లుల మెడలోని మంగళసూత్రాలను వదలదు' అంటూ ఒక మతాన్ని టార్గెట్ చేసి మాట్లాడారు. ప్రధాని స్థాయి వ్యక్తి ఇలా మాట్లాడటం తగునా?

మనం వేసే ఓటే మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఓటర్లు ఒక్కసారి ఆలోచించాలి. కులం, మతం, జాతి అనే అభిమాన, దురాభిమానాలకు, తాత్కాలిక రాయితీలు, ప్రలోభాలకు లొంగిపోవద్దు. ఓట్ల కోసం చెప్పే మాటలు, వాగ్దానాల ఒరవడిలో కొట్టుకుపోవద్దు. నాయకులు, పార్టీల గత చరిత్ర, హామీల అమలును తెలుసుకొని ఓటు వేయండి. ఓటు మన హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా.

# కంచుకోటల్లో ఓటమి భయం

కేరళలోని వయనాడ్లో ఇటీవల పోలింగ్ ముగిసింది. కాంగ్రెస్ అప్రకటిత ప్రధాని అభ్యర్థి రాహుల్గాంధీకి అసలు మానసిక రాజకీయ సంక్షోభం మొదలైంది. నెహ్రూ-గాంధీ పరివారానికి పెట్టని కోటలుగా ప్రచారంలో ఉన్న రాయ్బరేలీ, అమేఠీ పార్లమెంటు స్థానాల్లో తమ కుటుంబసభ్యులు ఇద్దరూ పోటీ చేయాలా? లేదా ఒక్కరైనా బరిలోకి దిగాలా? అనే ధర్మసంకటం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్గాంధీ, ఆయన చెల్లెలు ప్రియాంకాగాంధీని ఇంకా పీడిస్తూనే ఉన్నది.

18వ లోక్సభ ఎన్నికలు ఐదో దశలో భాగంగా మే 20న పోలింగ్ జరిగే ఈ రెండు ప్రతిష్ఠాత్మకమైన స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. కిందటి ఎన్నికల్లో రాహుల్ను అమేఠీలో ఓడించి సంచలనం సృష్టించిన బీజేపీ నేత, కేంద్రమంత్రి స్మృతి ఇరానీ మొదటి రోజే నామినేషన్ దాఖలు చేశారు. ఈ రెండు 'కుటుంబ' సీట్లలో అన్నాచెల్లెళ్లు పోటీ చేయాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఆదివారం సమావేశమైంది. అయితే ఆ కమిటీ తర్జనభర్జన పడినప్పటికీ చివరికి ఎటూ తేలకుండానే సమావేశం ముగియడం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న సందిగ్ధతకు అద్దం పడుతున్నది.

కాంగ్రెస్ అగ్రనేతల పోటీపై రెండు మూడు రోజుల్లో చెప్తామని, ఇంకా సమయం ఉందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. అయితే ఆయన ప్రకటనకు ముందే లీకులు జోరందుకున్నాయి. ఈ రెండు స్థానాల్లో ఒకచోటే గాంధీ కుటుంబ సభ్యులు పోటీ చేస్తారని, ఇద్దరూ పోటీ చేస్తారని, అమేఠీ నుంచి రాహుల్, రాయ్బరేలీ నుంచి ప్రియాంక తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతారని, అబ్బే అదేం కాదు, త్వరలో రాయ్బరేలీ నుంచి రాహుల్, అమేఠీ నుంచి ప్రియాంక నామినేషన్లు వేస్తారని%ొ% ఇలా రకరకాలుగా కాంగ్రెస్ వర్గాల నుంచి ఆదివారం మీడియాకు లీకులు అందాయి.

2014 సార్వత్రిక ఎన్నికల నుంచి బీజేపీకి కంచుకోటగా మారిన ఉత్తరప్రదేశ్లో పరిస్థితి కొంత మారిందని, బీజేపీకి ఆ రాష్ట్రంలోని మొత్తం 80 సీట్లలో 40కి మించి రావని ఎన్నికల పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అయినా రాయ్బరేలీ, అమేఠీలో పోటీ చేయడానికి అన్నాచెల్లెళ్లకు ధైర్యం చాలడం లేదని కాంగ్రెస్ నాయకులే లోపాయికారిగా మీడియాకు ఉప్పందిస్తున్నారు. పోటీ చేస్తే ఒక తంటా, చేయకపోతే మరో తంటా అన్నట్టు తయారైంది కాంగ్రెస్ అగ్రనేత పరిస్థితి. రెండోసారి స్మృతి ఇరానీ చేతిలో ఓటమిపాలైతే పరువు పోతుందనే అనుమానం రాహుల్ను వెంటాడుతున్నట్టుంది. అందుకే ఆయన ఇప్పటికీ ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. రెండు సీట్ల జోలికి పోకుండా పోటీకి దూరంగా ఉందామనుకుంటే.. ఓటమి భయంతోనే బరిలోకి దిగడం లేదనే ప్రచారం జరిగే ప్రమాదమూ లేకపోలేదు. దీంతో ఏం చేయాలో తెలియక కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం కూడా అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నది.

అవి సొంత జాగీర్లా?: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్గాంధీ మొదటి రెండు పార్లమెంటు ఎన్నికల్లో (1952, 57) రాయ్బరేలీ నుంచి ప్రాతినిధ్యం వహించారు. మరణించే వరకు ఆయన రాయ్బరేలీ ఎంపీగానే కొనసాగారు. ఈ కారణంగానే 1967లో రాయ్బరేలీ నుంచి ఇందిరాగాంధీ మొదటిసారిగా లోక్సభ బరిలో దిగారు. అప్పటి నుంచి ఆమె వరుసగా 1971, 1977, 1980లో కూడా అక్కడి నుంచే బరిలోకి దిగారు. 1980లో తొలిసారి మెదక్, రాయ్బరేలీ నుంచి పోటీ చేసిన ఆమె రెండుచోట్లా గెలుపొందారు. అనంతరం మెదక్ ఎంపీగా కొనసాగి, రాయ్బరేలీ స్థానానికి రాజీనామా చేశారు. మరణించే సమయానికి ఆమె మెదక్ ఎంపీగా ఉన్నారనే విషయం అందరికీ తెలిసిందే.

అలహాబాద్లో పుట్టి పెరిగిన నెహ్రూ మూడుసార్లు (1952, 1957, 1962) అలహాబాద్, అలహాబాద్ జిల్లాలో అంతర్భాగమైన ఫూల్పూర్ నుంచి లోక్సభకు ఎన్నికయ్యారు. అయితే తండ్రి పోటీచేసి గెలిచిన, ఇందిరమ్మ పుట్టిన అలహాబాద్ ప్రాంతం ఎందుకో మరి నెహ్రూ-గాంధీ కుటుంబానికి 'ఇంటి నియోజకవర్గం' కాలేకపోయింది. రెండుసార్లు ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్,



ఆయన కన్నుమూశాక సొంత మేనత్త విజయలక్ష్మీ పండిత్ ఉప ఎన్నికలో గెలిచిన రాయ్బరేలీ మాత్రమే దేశానికి ప్రథమ కుటుంబంగా చెప్పుకొనే నెహ్రూ-గాంధీ పరివారానికి 'సొంతూరు లేదా సొంత సీటు'గా మారడానికి కారణాలు లేకపోలేదు.

అలహాబాద్, ఫూల్పూర్ స్థానాలు ప్రధానంగా నగర ప్రాంతాలు. నగర ఓటర్లు ఎక్కువగా ఉన్న ఆ స్థానాల్లో గెలుపు అంత తేలిక కాదు. సునాయాసంగా గెలిచేందుకు అవి అనుకూలం కాదు. అందుకే 80 శాతానికి పైగా గ్రామీణ ప్రాంత ఓటర్లున్న రాయ్బరేలీ గాంధీ కుటుంబానికి కంచుకోటగా మారింది. అక్కడి అమాయక ప్రజలు కాంగ్రెస్కు ఓటేస్తారనే భావనతోనే ఇందిరమ్మ కుటుంబం ఆ స్థానాన్ని తమ కంచుకోటగా ఎంచుకున్నది.

అయితే అదే కంచుకోట రాయ్బరేలీ ఎమర్జెన్సీ ముగిసే సమయంలో జరిగిన 1977 ఎన్నికల్లో ఇందిరాగాంధీని 50 వేల ఓట్లకు పైగా తేడాతో ఓడించి, ఆధునిక ప్రజాతంత్ర భారత చరిత్రను గొప్ప మలుపు తిప్పింది. అలాగే, నియోజకవర్గాల పునర్విభజనతో అప్పుడే ఉనికిలోకి వచ్చిన పక్క పార్లమెంట్ స్థానం అమేఠీ నుంచి పోటీ చేసిన ఇందిరమ్మ చిన్న కొడుకు సంజయ్గాంధీ కూడా తల్లితో పాటే పరాజయం పాలయ్యారు.

ప్రియాంకను ఎన్నికల బరిలోకి దించరా?: 1980 ఎన్నికల్లో సంజయ్గాంధీ అమేఠీ నుంచి మాత్రమే పోటీ చేశారు. కానీ, ఇందిర మాత్రం మెదక్ నుంచి కూడా బరిలో దిగారు. ఒక్క ఓటమితోనే ధైర్యశాలి ఇందిరమ్మకు రాయ్బరేలీపై నమ్మకం సడలింది. అలాగే ఆమె పెద్ద కోడలు, కాంగ్రెస్ నేత సోనియాగాంధీ తొలిసారి 1999లో పార్లమెంటుకు పోటీ చేయాలని నిర్ణయించుకున్నాక రాయ్బరేలీతో పాటు కర్ణాటకలోని బళ్లారి నుంచి కూడా బరిలోకి దిగారు. రాయ్బరేలీపై నమ్మకం లేకనే ఆమె రెండు చోట్లా బరిలోకి దిగారన్న విషయం అందరికీ తెలిసిందే. ఆ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన ఆమె బళ్లారి స్థానానికి రాజీనామా చేసి రాయ్బరేలీ ఎంపీగా కొనసాగారు. అప్పటి నుంచి ఆమె రాయ్బరేలీ ఎంపీగానే కొనసాగారు.

ఈ నెల ఆరంభంలో రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ఎన్నికవడంతో ఆమెకు రాయ్బరేలీతో ఉన్న బంధం తెగిపోయింది. 2004, 2009, 2014లో లోక్సభకు పంపిన అమేఠీలో ఓటమిపాలయ్యే సూచనలు కనిపించడంతో 2019లో రాహుల్గాంధీ కేరళలోని కాంగ్రెస్ కంచుకోట వయనాడ్కు వలస వెళ్లిపోయారు. అక్కడి నుంచి పోటీ చేసి తన పార్లమెంటు సభ్యత్వాన్ని నిలుపుకొన్నారు. గతంలో తన చేతిలో ఓటమిపాలైన స్మృతి ఇరానీ 2019లో ఘన విజయం సాధించడం రాహుల్ ఎన్నటికీ మరవలేని షాక్గానే చెప్పుకోవాలి.

అదృష్టవశాత్తూ రెండో దశలో ఎన్నికలు జరిగిన కేరళ వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్.. ఇప్పుడు అమేఠీ, రాయ్బరేలీలో నామినేషన్ దాఖలుపై గుంపుచింపులు పడుతున్నారు. ఎంత పెద్దనాయకుడైనా సొంత స్థానంలో ఓటమి ఛాయలు కనిపిస్తే రెండో స్థానం నుంచి పోటీ చేయడంలో తప్పు లేదు. మాజీ ప్రధానులు ఇందిర, వాజపేయి, మాజీ ఉప ప్రధాని ఎల్కే అద్వానీ వంటి దిగ్గజాలు కూడా ఇలాగే రెండు చోట్ల నుంచి పోటీ చేసినవారే. కానీ, రాయ్బరేలీ, అమేఠీ పార్లమెంట్ స్థానాలు తమ కుటుంబానికి కంచుకోటలు అని చెప్పుకొంటూనే అక్కడి నుంచి పోటీపై నెహ్రూ-గాంధీ వారసులు ఇంతగా వెనకాముందూ ఆలోచించడం వారి రాజకీయ అపరిపక్వతకు, ఓటమి భయానికి నిదర్శనం.ద

ఇక తెలుగు ప్రాంతం విషయానికి వస్తే.. తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినాయకుడు కె.చంద్రశేఖర్రావు తన సొంతూరు, ప్రధానంగా పట్టణ ప్రాంతం మూడొంతుల వరకు ఉన్న సిద్దిపేట నుంచి అసెంబ్లీకి, కరీంనగర్, మహబూబ్నగర్, మెదక్ నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

జననేతగా పేరు ప్రఖ్యాతులు వచ్చాక ఎన్టీఆర్, కేసీఆర్, మర్రి చెన్నారెడ్డి వంటి పెద్ద నాయకులు తమ సొంతూళ్లకు ఎంతో దూరంగా ఉన్న నియోజకవర్గాల నుంచి పోటీ చేయడానికి ఏ మాత్రం వెనుకాడలేదు. అలాంటిది కుటుంబ కంచుకోటలుగా చెప్పుకొనే రెండు సీట్ల నుంచి పోటీకి కాంగ్రెస్ అగ్రనేతలు వెనుకాడటం ఆ పార్టీ ఎంతటి దీనస్థితిలో ఉందో చెప్పకనే చెప్తున్నది.

ఈ నేపథ్యంలో తెలంగాణలోని 17 సీట్లలో తాము 14 గెలిస్తే రాహుల్ ప్రధాని అవుతారని కాంగ్రెస్ సీఎం రేవంత్రెడ్డి చెప్పడం ఎవరిని మభ్యపెట్టడానికో అర్థం కావడం లేదు. మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. 20 ఏండ్లుగా కాంగ్రెస్ అమ్ములపొది నుంచి వదిలిన బ్రహ్మాస్త్రంగా ఊరూవాడా పేరుమోసిన ప్రియాంకావాద్రా ఇప్పుడు 52 ఏండ్లు దాటుతున్న సమయంలోనైనా పార్లమెంటుకు పోటీ చేస్తారా? లేదా? అనే ప్రశ్నకు సమాధానం ఏమిటనేది ఇంకా తేలలేదు. గెలుపు గ్యారెంటీ అన్న చోట నుంచి బరిలోకి దిగడం లేదా పోటీకి దూరంగా ఉండటానికి నెహ్రూ-గాంధీ కుటుంబ సభ్యులకు సంపూర్ణ స్వేచ్ఛ ఉంది. కాంగ్రెస్ పార్టీలోని పెద్ద కుటుంబాల నేతలే పోటీ చేయడానికి వెనుకడుగువేస్తుంటే ఇక సాధారణ నాయకుల పరిస్థితి ఏమిటని కార్యకర్తలు, ప్రజలు ప్రశ్నిస్తు న్నారు? అగ్రనేతలకే నమ్మకం లేకుంటే వాళ్లను ప్రజలెలా నమ్ముతారు, నమ్మి ఓటెలా వేస్తారు?



# రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి..

**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..**

**శేర్లింగంపల్లి వెలుతురు:** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఆల్విన్ కాలనీ 2వ ఫేస్ లోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంజిత్ రెడ్డి తనయుడు గడ్డం ఆర్యన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృషి చేయాలని కాలనీ వారిని కోరారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, గిరి ప్రసాద్ రెడ్డి, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భాస్కర్, లింగయ్య, యాదవ రెడ్డి, నాగేషగౌడ్, జఫ్ఫార్ హుస్సేన్, యాదగిరి, స్కూల్ శ్రీను, లంబ శ్రీను, ఫారూఖ్, ఖలీమ్, బషీర్, షఫీ, మహేష్, వాలి నాగేశ్వరరావు, రాజు, పాషా, వాలి, చంద్రశేఖర్, ఫిలిప్, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు

**- యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్..**

**శేర్లింగంపల్లి వెలుతురు:** శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కొనియాడారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఇందిరాగాంధీ చౌరస్తాలో రామకృష్ణ గౌడ్ అనిల్ రెడ్డితో కలిసి కార్మిక సోదరులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ ఈ ప్రపంచంలో కష్టపడే



ప్రతివారూ కార్మికులే.. శ్రమించే ప్రతివారూ శ్రామికులే అన్నారు. అందరూ అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటూ పని చేస్తున్న కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి శ్రీను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బిఆర్ఎస్, బీజేపీకి బిగ్ షాక్..

**కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు..**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్, బిజెపికి బిగ్ షాక్ తగిలింది. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్‌కి చెందిన మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మరియు నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్ కుమార్ యాదవ్



రామచందర్ లక్ష్మారెడ్డి లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సీఎం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉరిటీ వెంకట్ రావు, రవీందర్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి పార్లమెంటు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి**

# గెలుపుకై ఇంటింటి ప్రచారం

**రామన్నపేట,వెలుతురు న్యూస్:** కొమ్మాయిగూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, రామన్నపేట మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మీ అమూల్యమైన ఓటు



వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం భాగంగా, కొమ్మాయిగూడెం 40వ బూత్ లో గడప గడప ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య, MPTC వనం హర్షిని, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గురిజాల మహేష్ రెడ్డి, సీనియర్ నాయకులు బండ నర్సిరెడ్డి, కునూరు కృష్ణ, గోపగోని సహదేవ, గోపగోని శ్రీను, బాలగొని గణేష్, తీర్పుల ఐలయ్య,ఎర్ర నర్సింహా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్లూరి శివ, ఆకిటి శేఖర్, బాతరాజు విష్ణు, కల్లూరి మహేష్, బాతక మహేష్, తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంటు ఎన్నికలు తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య పోటీ..సిఎం రేవంత్ రెడ్డి

**శేర్లింగంపల్లి వెలుతురు:**


పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణ పౌరుషానికి, ఢిల్లీ అధిపత్యానికి మధ్య జరుగుతున్న పోటీలో గుజరాత్ టీంను డక్ అవుట్ చేస్తాం సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియిజకవర్గంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ పౌరుషాన్ని మల్లి చాటి చెప్పేవిధంగా చేవెళ్ల గడ్డ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేయాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గతంలో డిసెంబర్ 3న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ 420 ప్రభుత్వాన్ని సెమీఫైనల్స్ లో గద్దె దింపి ప్రజా ప్రభుత్వాని ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు, రానున్న మే 13న జరగనున్న ఫైనల్స్ లో గురజాత్ టీంను ఓడించి తెలంగాణ కాంగ్రెస్ టీంను గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ దేశంలో ఎస్సి, ఎస్టీ, ఓబీసి, బిసి రిజర్వేషన్లు రద్దు చేయాలన్న ఆలోచన చేస్తున్న బీజేపీ పార్టీకి సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ దేశంలో ప్రతి సామాజికవర్గం నుండి డాక్టర్లగా, ఇంజనీర్లుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ప్రజా క్షేత్రంలో నిలదొక్కుకోడానికి కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను ఏర్పాటు చేయగా, వారి ఉన్నతిని ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం రేజర్వేషన్లను రద్దు చేసే ప్రయత్నం చేస్తుందని దానికి అడ్డుకట్ట వేసే విధంగా తెలంగాణ కాంగ్రెస్ కు 14పైగా ఎంపీ సీట్లు ఇచ్చి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు దిశగా కార్యకర్తలందరు కృషి చేయాల్సిందిగా కోరారు. ఢిల్లీ లో కుట్ర పూరితంగా తెలంగాణ కాంగ్రెస్ పై వేస్తున్న కేసులకు భయపడేది లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన 200లకు పైగా కేసులను ధైర్యంగా ఎదురుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసాం అని గుర్తు చేశారు. మియాపూర్ నుండి రామచంద్రపురం వరకు మెట్రో రైలు తెచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సోనియా గాంధీ పునర్విభజన చట్టం ద్వారా ఖమ్మం జిల్లాలో బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ జిల్లాలో కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ, శేరిలింగంపల్లిలో ఐటీఐఆర్ కారిడార్ ఇచ్చి లక్షలాది ఉద్యోగాల కల్పనకు దోహద పడ్డారని అన్నారు. విద్యా అభివృద్ధి కొరకు ఐఐఎం, ఐఐటీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

గత పది ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు ఏమిచ్చింది అయ్యా అంటే 'గాడిద గుడ్డు' ఇచ్చింది అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రము కోసం పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కు జాతీయ హోదా, హైదరాబాద్ నగరానికి మెట్రో అడిగితే మోడీ గాడిద గుడ్డు ఇచ్చిండు అని ధ్వజమెత్తారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షలు, మహిళలకు 500లకే గ్యాస్ సిలిండర్ ఆడబిడ్డలకు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తెలంగాణ పేదలకు 4 లక్షల ఇళ్ళు, తెలంగాణ నిరుద్యోగులకు 3 నెలల్లో 30వేళ ఉద్యోగాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా ?..గాడిద గుడ్డు ఇచ్చిన మోడీ కావాలా ఆలోచించాలని సూచించారు. చేవెళ్ల నుండి రంజిత్ రెడ్డికి లక్ష మెజారిటీ ఇచ్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలనీ సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఎం ముఖ్యసలహదారులు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ టిఎంఆర్ఈఐఎస్ అధ్యక్షులు ఫాయీమ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, జనాబ్ హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.







# ఎస్ ఎస్ సి ఫలితాలు వీరపట్నం బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ 10/10 సాధించిన కంబాలపల్లి సాత్విక

**ఇబ్రహీంపట్నం వెలుతురు మే 01:** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బ్రిలియంట్ విద్యార్థులు మరోసారి 10/10 పాయింట్లు సాధించి ప్రభంజనం సృష్టించారు, మంగళవారం 10 ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండలంలోని చర్ల పటేల్ గూడా గ్రామానికి చెందిన కంబాలపల్లి సాత్విక తండ్రి శ్రీనివాస్ రెడ్డి 10/10 పాయింట్లు సాధించారు, అలాగే సరాల మనస్విని 10/10 గ్రేడ్ సాధించింది.

ఈ అమ్మాయిలు బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ కు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారు కావున ప్రిన్సిపాల్ వెంకటేష్ వారిని అభినందించి సన్మానించి టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు

# శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే..

**- ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్‌పల్లి, వెలుతురు:** హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే అని కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ కార్మికుల మేడే దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని 5వ ఫేస్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జిహెచ్ఎంసి కార్మికులను ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరము అల్పాహారము అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక సోదర సోదరిమణులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల శ్రమను రోజుల కొద్దీ దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు క్రింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాటాలు చేసి చివరకు ప్రాణాలు సైతం త్రుణప్రాయంగా త్యాజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనం అన్నారు. 1923 లో మొదటిసారిగా భారత దేశంలో మేడే ఉత్సవాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే కార్మికులే ఈ దేశానికి పట్టుకొమ్ములన్నారు. తమ కష్టముతో సమాజ సంపదను పెంచేది




కార్మికులేనని, శ్రామికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్, అంజి , పులగం సుబ్బు, సత్య సాయి , గుణశేఖర్, నవీన్, మోటిపల్లి శివ, మారుతి, చిన్నందేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

**శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు...**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలీల్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ గోపంపల్లి ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్, సోఫా నగర్ నుంచి సుమారు 500 మందితో ప్రజా నాయకుడి వెంటే తాము ఉంటామని కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం గ్రహించి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ రాజ్యంలోనే పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల, కులాల అభివృద్ధికి కృషి చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా దేశ భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతుందని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, పల్లపు సూరందేర్, దయాకర్ యాదవ్, పోచయ్య, డీసీసీ జనరల్ సెక్రటరీ కోమరగొని సురేష్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, జహంగీర్, జుబేర్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## కేకేఆర్ ఫ్రీ ఎడ్యుకేషన్ ట్రస్టు ద్వారా పేద ప్రతి పేద విద్యార్థికి అవకాశం కల్పించడం చాలా సంతోషకరం

- ప్రసాద్ సగరపు



**విజయవాడ, వెలుతురు మే 01:**
డాక్టర్ కేకేఆర్ ఫ్రీ ఎడ్యుకేషన్ ట్రస్ట్ పేద విద్యార్థులకు 8వ తరగతి నుండి ఇంటర్ ఐదేళ్ల బ్యాంకు లోన్స్ ద్వారా ప్రతి పేద విద్యార్థికి అవకాశం కల్పించడం చాలా సంతోషకరమని ఆల్ ఇండియా విద్యార్థి యువజన జేఏసీ చైర్మన్ ప్రసాద్ సగరపు అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు నిరుపేదలకు నిరుపేద విద్యార్థులకు ఇలాంటి స్కీం లు దేశంలో ఏ విద్య సంస్థ కూడా పెట్టలేదని ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న డాక్టర్ కేకేఆర్ చైర్మన్ కోసరాజు కోటేశ్వరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు ఉపయోగించుకోవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

### కార్మికులకు ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే శుభాకాంక్షలు తెలిపిన: కాట

**రామచంద్రాపురం వెలుతురు మే 01:**
ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా రామచంద్రాపురం లోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గారికి మద్దతును తెలుపుతూ ఉమ్మడి మెదక్ కార్మిక సంఘాలు మరియు ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం






నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు మరియు ఎంపీ అభ్యర్థి నీల మధు గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాట శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలుపుతూ, మెదక్ పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీ గారు గతంలో మనకు బిడిఎల్, బిహెచ్ఇఎల్, ఓడిఎఫ్ లాంటి పరిశ్రమలను తెచ్చి కార్మికులకు ఉపాధిని కల్పించారు అని గుర్తు చేశారు. ప్రజలకు ఏదైనా మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే కాంగ్రెస్ పార్టీ ఒకటే అన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మధు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లూరు మాజీ సర్పంచ్ పెంటయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### బిజెపి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్

**చౌటుప్పల్, వెలుతురు మే 01:**
మహాజన్ సంపర్క్ ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారి కమలం పువ్వు పై ఓటు వేసి, మన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర



నర్సయ్య గౌడ్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ అంకిరెడ్డిగూడెం గ్రామం బూత్ నెం 28 లో బూత్ అధ్యక్షులు పాలెం వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులు పర్నే శ్రీను రెడ్డి, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు ముద్దం లింగస్వామి గౌడ్, గురిజ బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఇంట్లో శుభకార్యం వేళ కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

**జహీరాబాద్, 01 మే, వెలుతురు :**
ఇంట్లో శుభకార్యానికి ఏర్పాట్లు చేస్తు యువకుడు కరెంట్ షాక్ తో మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం పొట్ పల్లి లో తీవ్ర విషాదాన్ని నింపింది. పొట్ పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి పాండు(28) గొందాళం పండగ కోసం ఇంట్లో విద్యుత్ లైట్ల ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో కుప్పకూలిపోయాడు. ప్రమాదాన్ని గుర్తించిన కుటుంబీకులు విద్యుత్ సరఫరా నిలిపివేసి పాండును జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృత్యువాతపడ్డాడు. గొందాళం పండగ కోసం సమీప బంధువులను పిలిచి వారి ఎదుట ప్రమాదానికి గురై యువకుడు మృతి చెందడంతో శుభకరం జరిగే ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



## సతీష్ చారి, మన్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం...

**తూప్రాన్, మే 01, వెలుతురు న్యూస్:**
మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపల్ లోని వివిధ వార్డులలో తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ చారి , ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డి మద్దతుగా ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు.ఏ ఇంటికి వెళ్లిన ఎవరిని అడిగిన కేసీఆర్ గారి హామీలు పథకాలు మాకు ఎంతో లబ్ధి జరిగాయని ప్రజలు అంటున్నారు, కెసిఆర్ హయాంలోనే ప్రజలు సంక్షేమంగా ఉన్నారని, కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా రాలేదని కరువు కష్టాలతో కరెంటు కోతలతో బాధలు పడుతున్నారని చెప్తున్నారు.

అబద్దాల హామీల రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి అని ప్రజలు స్వయంగా కోరుతున్నారని మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి అన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపిద్దామని, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి మాజీ ఐఏఎస్ ఆఫీసర్ , చదువుకున్న విద్యావంతులు ప్రజలకు ఏ విధంగా సహాయ పడాలని వారికి తెలుసునని , ప్రజల బాగు కోసం 100 కోట్ల ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నాడని , వివాహాది శుభకార్యాలకు న మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పెళ్లిళ్ల వివాహ ది శుభకార్యాలకు ఫంక్షన్



హాల్ ఏర్పాటు చేస్తాననిమాటిచ్చారని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నే శ్రీనివాస్, సతీష్ ,మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమం లో మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి, ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాస్, మల్లికార్జున గౌడ్ , యాసిన్, మహమ్మద్ హుస్సేన్ ,బాయ్ కాడి ఆంజనేయులు, మహమ్మద్ అహ్మద్,నాగరాజు,బిక్షపతి, గణేష్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మన్నే నాగరాజు, మాజీ వార్డు మెంబెర్ మాలే సంతోష్, ఉప్పల నర్సింలు గుప్తా, మామిండ్ల అనిల్, బందెల నరేష్, యాసిన్, నాగరాజు యాదవ్,మహేష్,సిందే చంద్రం, పసుల విజయ్, జయరాం, చెలిమల నరేష్, గణేష్, శ్రీనివాస్ రెడ్డి,బిక్షపతి , బూత్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు నాయకులు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమ వలన వచ్చే అదనపు విలువ కార్మికులకు పంపిణీ జరగాల్సిందే..

**కొల్చారం 01 మే 2024 (వెలుతురు న్యూస్):**
మండల కేంద్రమైన కొల్చారంతో పాటు పోతంశెట్టిపల్లి , అంసాన్పల్లి, ఎనగండ్ల, సంఘాయిపేట తదితర గ్రామాల్లో బుధవారం మే డే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, మండల అధ్యక్షుడు సత్తయ్యల ఆధ్వర్యంలో కొల్చారం బస్టాండ్ వద్ద జండావిష్కరణ చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో మార్కెట్ లో 16 గంటల పని దినాన్ని 8 గంటలకు తగ్గించాలని, కనీస వేతనం, పని భద్రత కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని పోరాటం ప్రారంభమయిందని, ఆనాటి పోరాట స్ఫూర్తి తో ప్రపంచ దేశాలలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు కొనసాగాయాన్నారు. ఈ పోరాటాల ఫలితంగా 8 గంటల పని చట్టం, ఇతర కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు.


8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికులకు ద్రోహం చేసింది కేంద్ర ప్రభుత్వం అని దుయ్యబట్టింది.

కార్మికులు తమ రక్తం దార పోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని, కార్మికుల అదనపు విలువ పంపిణీ జరగాల్సిందేనని అన్నారు. కేంద్రంలో 138 సంవత్సరాల క్రితం కార్మికుల జీవన విధానం ఎలా ఉండేదో నేడు పాలకుల తీరుతో తిరిగి అదే స్థితికి దిగజారుతున్నాయన్నారు.

సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం తీసుకురావడం అంటే



శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని, పెట్టుబడుదారుల కొమ్ముగాయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షకుల జీవితాలతో చలగాటమాడుతుందన్నారు. భవిష్యత్తులో కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యృమంలో మండల నాయకులు సత్తయ్య, హమాలీ కార్మికులు, గ్రామ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

**ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు 19 బృందాల ఏర్పాటు**

**మే 3 నుంచి మే 5 వరకు 744 మంది ఓటర్లకు హెూం ఓటింగ్ సౌకర్యం**

**ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలు**

**క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్, సిసి టివి కేమేరాల ఏర్పాటుకు చర్యలు**

**పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**మెదక్ బ్యూరో, మే 01, వెలుతురు:**
సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.

బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, వెబ్ క్యాస్టింగ్, తదితర అంశాల పై పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటిలో ఓటు వేసే సమయంలో ఓటర్ల సీక్రసి కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియో గ్రాఫీ చేయాలని అన్నారు.



మే 13నపోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగిన అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ 6 గంటల వరకు పొడిగించిందని , సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసిన అసెంబ్లీ సెగ్మెంట్లలో యధావిధిగా సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగుస్తుందని, ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.

ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ లి జిల్లాలో తుది ఓటరి జాబితా రూపొందించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేయడం జరిగిందని అన్నారు. 744 మంది హెూం ఓటింగ్ లో పాల్గొంటున్నారని, మే 3 నుంచి మే 5 వరకు హెూం ఓటింగ్ పూర్తి చేసేందుకు 63 బృందాలను ఏర్పాటు చేశామని, హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే 14,000 సిబ్బంది కోసం నియోజకవర్గాల ఆర్డీవో కార్యాల యాలు జిల్లా కలెక్టర్ కార్యాలయాలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు మంది ఓటర్లకు (73%) ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, పోలింగ్ కేంద్రా లలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లావ్యాప్తంగా మొత్తం 142పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 381 పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మెదక్ ఆర్‌డిఓ, రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం

**- జిల్లా ఎన్నికల అధికారి శశాంక**

**రంగారెడ్డి, మే 01,(వెలుతురు):**
పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వికాస్ రాజ్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంటు ఎన్నికల పోలింగ్, కౌంటింగ్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాల కల్పన, పోస్టల్ బ్యాలెట్ కోసం చేపట్టిన చర్యలు, ఓట్ ఫ్రమ్ హోమ్, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, ఈవీఎం ల ర్యాండమైజేషన్, వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలింపు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్న భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలతో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద చేసిన ఏర్పాట్లు, సువిధ ద్వారా అనుమతుల జారీ, సీ-విజిల్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడం తదితర అంశాలపై ఒక్కో జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా చేవెళ్ళ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల సన్నద్ధత గురించి కలెక్టర్ శశాంక సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. 43 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడంతో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులందరికీ గుర్తులు కేటాయించామన్నారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కోసం 3 బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉందని, ఈ మేరకు బుధవారం ఐసిఐఎల్ నుండి బ్యాలెట్ యూనిట్లు ఈవీఎం గోడౌన్ కు చేరుకొనునయని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందంచే వాటి ఎఫ్.ఎల్.సీ జరిపిస్తున్నామని, ర్యాండమైజేషన్ అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ నియోజకవర్గ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. కాగా, ఓటరు సమాచార స్లిప్పులతో పాటు ఓటరు గైడ్, సి-విజిల్ కరపత్రాన్ని సైతం సిబ్బందిచే ఇంటింటికి తిరిగి పంపిణీ చేయిస్తున్నామని అన్నారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరుపుతున్నామని, నిర్ణీత గడువులోపు పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యంగ ఓటర్లు ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ ద్వారా ప్రయోగాత్మకంగా శిక్షణ ఇప్పించామని, పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ ఓటు సేకరించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే పీ.ఓలు, ఏపీఓలు, ఓపీఓలకు కూడా రెండవ విడత శిక్షణ కొనసాగుతోందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించేలా చర్యలు తీసుకున్నామని సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలిస్తూ వెంటదివెంట అనుమతులు జారీ చేస్తున్నామని, సీ-విజిల్ ఫిర్యాదులతో పాటు జిల్లా స్థాయిలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ కు 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సకాలంలో స్పందిస్తూ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జర్నల్ అబ్జర్వర్, వ్యయ అబ్జర్వర్ లతో ఈ నెల 3, 7, 11 తేదీలలో ఎక్సపెండిచర్ ఇన్స్ట్రక్షన్ జరుగుతుందన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత, జడ్పిసిఇఓ కృష్ణా రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# కుల, మత,ప్రాంతాలుగా, కార్మిక వార్గన్ని చీల్చే కుట్ర

**బ్రాహ్మణీయ,మనువాద,దళారి దోపిడీ పాలక వర్గాల కుట్రలను తిప్పి కోటండి**

**సిపిఐ ( యం ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు**

**రాజమండ్రి మే 1 వెలుతురు న్యూస్:**
కుల, మత, ప్రాంతాలుగా, కార్మిక వార్గన్ని చీల్చే కుట్ర జరుగుతుందని, బ్రాహ్మణీయ,మనువాద,దళారి దోపిడీ పాలక వర్గాల కుట్రలను తిప్పి కొట్టాలని సిపిఐ ( యం ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు.అంతర్జాతీయ శ్రామిక కర్మికా 138 వ మే డే వారోత్సవాల్లో IFTU(శ్రామిక స్పందన) పిలుపులో భాగంగా రాజమండ్రి లో జరిగిన కార్యక్రమం లో జరిగిన కార్మిక ర్యాలీ,బహిరంగ సభలో సిపిఐ( యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక చరిత్రలో కార్మికుల హక్కుల కోసం రక్తం చిందించి హక్కులను సాధించిన రోజే మే డే అని చికాగో నగరంలో హే మార్కెట్లో మరణించిన కార్మికులకు విప్లవ జేజేలు తెలియ జేశారు ,ప్రస్తుతం అమెరికా సామ్రాజ్య వాదం,కార్పొరేట్ కంపెనీలకు వ్యే తిరేకంగా ప్రపంచ కార్మిక వర్గం సామ్రాజ్యం వదం,కార్పొరేట్ కంపెనీల దోపిడికై మరియు సమసమాజం నిర్మాణం కోసం మీ ఎల్ టెంట్ పోరాటాలు నిర్వహించాలి అన్నారు. ఒక్క పక్క ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్యవాదం తన ఆయుధాల వ్యాపారం ,తృతీయ ప్రపంచాల దేశాలు తమ చెప్పు చేతుల్లో ఉంచుకునేదుకే దేశాల మధ్య అంతర్యుద్ధం కొనసాగిస్తూ లక్షల మంది అమాయక ప్రజలను ఉద్దలతో పొట్టన పెట్టుకుంటూనే ఉన్నారు, వియత్నాం, కొరియా, ఇరాక్,లిబియా, యుగో స్లేవియా, అపగనిస్తాన్ మరో పక్కఉక్రెయిన్, రష్యా,ఇజ్రాయేల్,పాలిస్తాన్ మధ్య భయంకర ఉద్దం జరుగు తుందన్నారు.ఈ ఉద్దాలు అని ప్రపంచ పోలీసు, ప్రపంచ మార్కెట్ తన గుప్పిట్లో ఉంచుకోవడం కోసం అమెరికా సామ్రాజ్య వాదం కొనసాగి స్తున్న ఉన్మాదం వీటికి వ్యతిరేకంగా ప్రపంచ కామ్యూనిస్ట్ లు ఐక్య ఉద్యమాలను నిర్మించాలన్నారు ,నరేంద్రమోడీ తన త్యాప దార్లు అందరూ అమెరికా సామ్రాజ్యవాద కంపినీల కోసమే పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ కార్పొరేట్ కంపెనీలకు అమ్మివేయడం ,అపారమైన ముడిసరుకు కల్గిన అడవులను పెద్ద కంపిణీలకు దారాదత్తం చేయడంఅడవులలో ఉంటున్న ఆదివాసీలను మావోయిస్టుల పెర్ల మీద చంపి వేయడం జైలో వేయడం హక్కుల కోసం పోరతున్న ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తల ను దేశద్రోహం,నక్సలైట్ కేసులు నమోదు చేసి జైల్లో నిర్భందించడం దారుణమని విమర్శించారు.దళితులు, ఆదివాసీలు, ముస్లింలను రెండవ శ్రేణిపౌరులుగా చూడడం వారిపై భౌతిక దాడులు చేయడంబ్రాహ్మణీయ, మనువాద దళారి rss VHP ,విశ్వ హిందూ, ధర్మం కోసమే అంటూ ఒకే దేశం,ఒకే ప్రజా,ఒకే రాజ్యం ,కోసం పనిచేస్తూ అన్నదమ్ముల ఉంటున్న భారత దేశ ప్రజలను కులం మతం, ప్రాంతాల పేరుతో విడగొడుతూ ,కార్మికుల కోసం 4 లేబర్ కోడ్లు,రైతులకు కనీస మద్దతుధర ఇవ్వకపోవడం బీజేపీ యొక్క దుర్మార్గం వీటన్నిటికీ విప్లవ ఉద్యమాలే శేరన్యమే ఈ కార్యక్రమలో, సిపిఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ కార్యదర్శి సహదేవ్,పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ ,మహిళా సంఘం నాయకులు సంపంగి పద్మ క్క సత్యం,తదితరాలు పాల్గొని ప్రసంగించారు




# ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

**కొల్చారం 01 మే 2024 (వెలుతురు న్యూస్):**
మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. జలాల్పూర్ గ్రామానికి చెందిన కొప్పుల రాములు (60) సంవత్సరాలు తాటి ముంజల కోసమని రోజు కూలి పని చేసుకునే వ్యక్తి పొట్టకూటి కోసం రోజు లాగానే తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. ఇతనికి భార్య లక్ష్మి (55) కుమారుడు ప్రసాద్ (32) సంవత్సరాలు ఒక కూతురు ఉన్నారు వీళ్ళ కుటుంబీకులను చూసి ఊరు మొత్తం శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయినందుకు మాజీ సర్పంచ్ లచ్చయ్య ఆయన కుమారుడు పెద్ద సంజీవులు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని




కోరడం జరిగింది.

## అసంఘటిత కార్మికుల అభివృద్ధి కోసం

# మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టాలి

**జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్ మే 1 వెలుతురు న్యూస్:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, అసంఘటిత కార్మికుల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసారు అసంఘటిత కార్మికులకు ఒక నిర్దిష్ట వయసు తర్వాత నెలా నెలా జీవిత కాలం ఫించన్ సదుపాయం కల్పించాలని అన్నారు. హైదరాబాద్లోని మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగానికి చెందిన పెయింటర్స్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్మిక, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాము పోరాటం చేయడమే కాకుండా వివిధ రకాల కార్మిక సంఘాలు చేసే పోరాటాలకు మద్దతు ఇస్తామని కాసాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య ఉన్నా తనను సంప్రదిస్తే సహకరిస్తానని చెప్పారు. కార్మిక సమస్యలు పరిష్కరిస్తేనే సమ సమాజ నిర్మాణం వైపు అడుగులు పడతాయని జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు గోలుకొండ రత్నం అన్నారు. తమకు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న కార్మికుల వల్ల ఉపాధి దొరకడం లేదని, స్థానికులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పెయింటర్స్ సంఘం కమిటీ అధ్యక్షుడు గూడెం బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సుగూరు శ్రీనివాస్, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఆర్ ఎస్ జే థామస్,పెయింటర్స్ కమిటీ ముఖ్య సలహాదారు మాటూరి కృష్ణ మోహన్, కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గంధమల్ల మోహన్ బాబు, ప్రధాన కార్యదర్శి ముక్క రాజు, ఉపాధ్యక్షులు జంగ శ్రావణ్ కుమార్, అమ్మన బోయిన నర్సింహా , సంయుక్త కార్యదర్శులు సిహెచ్ సుమన్, కొన్నె యల్లయ్య, జెర్రిపోతుల అశోక్, టి. మోహన్, కోశాధికారి ఇందిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి బిజెపి కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి

**కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి**

**వనస్థలిపురం వెలుతురు మే 01:**
వనస్థలిపురం బిజెపి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గారు బుధవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ గారితో కలిసి కండువా కప్పిన సీఎం రేవంత్ రెడ్డి గారు.. వెంకటేశ్వర్ రెడ్డి గారిని పార్టీలోకి



ఆహ్వానించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి చేయాలని సీఎం సూచించారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కాంగ్రెస్ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్, మెరుగు రమేష్ రెడ్డి, శ్యామ్ చరణ్ రెడ్డి, మాధవ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో ప్రతిభ చాటుకున్న కంబాలపల్లి సాత్విక

**అభినందించిన బీజేపీ నాయకులు**

**ఇబ్రహీంపట్నం వెలుతురు మే 01:**
ఇబ్రహీంపట్నం మండలంలోని చర్ల పటేల్ గూడా గ్రామానికి చెందిన కంబాలపల్లి సాత్విక తండ్రి శ్రీనివాస్ రెడ్డి గారి కుమార్తె పదవ తరగతి పరీక్షల్లో 10/10 సాధించినందుకు అమ్మాయిని కలిసి



శాలువాతో సన్మానించి స్వీట్స్ తినిపించి ముందు ముందు పరీక్షల్లో ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని కోరుకుంటూ అభినందించిన బిజెపి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు దండే శ్రీశైలం యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఎన్ను శేఖర్ రెడ్డి

## డికె అరుణమ్మ గెలుపు కోసం

# పాలమూరులో బిజెపి విస్తృత ప్రచారం

**పాలమూరు, వెలుతురు మే 01:**
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పాలమూరు ఎంపీ అభ్యర్థి డికె అరుణమ్మ గెలుపే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో అమ్మపూర్ గ్రామం, చిన్న చింత కుంట మండలం, కార్నర్ మీటింగ్ గ్రామ బూత్ కమిటీల ఆధ్వరంలో బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




ప్రజలు కూడా సానుకూలంగా స్పందిస్తూ డికె అరుణమ్మ ని భారీ మెజారిటీతో గెలిపించి మూడవ సారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి గా గెలిపించుకుంటామని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బోస్పాలి ప్రతాప్ దేవరకద్ర అసెంబ్లీ ప్రభారి, అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కూర్వ రమేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నంబి రాజు, మండల అధ్యక్షుడు దశరథ ,కె.లక్ష్మీ రాము ఎంపిటిసి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహా యాదవ్, నంబి శ్రీకృష్ణ, బలస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి!..మే డే వర్ధిల్లాలి!

**"మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్"**

**తూప్రాన్, మే 01, (వెలుతురు):**
ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ని పురస్కరించుకొని ఈ సందర్భంగా తాపీ కార్మికులకు మరియు ఇండస్ట్రీ & పారిశుద్ధ కార్మికులకు ప్రతి కూలి పని చేసే కార్మికునికి అందరికీ సోదర సోదరీమణులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్.

కష్టాన్ని నమ్మి శ్రమించే ప్రతి కార్మికుడు అందరితో ఐక్యమత్యం తో కలిసికట్టుగా ముందుకు సాగాలని, ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల కార్మిక సోదరులు డీ హైడ్రెషన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
కార్మిక సోదరులు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.





## బిఆరెస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా...

**మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ జోరుగా ఇంటిఇంటి ప్రచారం**

**తూప్రాన్, మే 01, వెలుతురు ప్రతినిధి:**
తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బిఆరెస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కి మద్దతుగా పలు వార్డులలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా బొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని బిఆరెస్ పార్టీ అబ్యర్థి వెంకట్రామిరెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమా సత్య లింగం, బిఆరెస్ పార్టీ నాయకులు షేక్ సత్తార్, శ్యామల అశోక్, ఉపేందర్, బాయికాడి అంజి, చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో**

## మే డే కార్మిక దినోత్సవం

**వెలుతురు న్యూస్ నారాయణపూర్ మే 01:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి చేనేత కార్మికుల జెండా ఎగరవేశారు.



పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరిపెల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులు తాము చేసిన చేనేత ఉత్పత్తులు అమ్ముడుపోవడం లేదని దీనివల్ల చేనేత కార్మికులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని,కరోనా నుండి ఇప్పటివరకు చేనేత కార్మికులు చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని,ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులంతా కలిసి పని చేసిన తినడానికి తిండి కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో విడం సాయి కిషోర్,సింగం కృష్ణ,దోర్నాల కృష్ణ,గంజి అంజయ్య,సింగం భాస్కర్,దోర్నాల సత్యనారాయణ,విడం వెంకటేశం,గుర్రం సత్యనారాయణ, మేకనీ రామకృష్ణ,సురపల్లి శ్రీనివాస్, కర్నాటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

**మేడే స్పూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం**

## పోరాటాలు చేయాలి..

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య**

**వెలుతురు న్యూస్ నారాయణపూర్ మే 01:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రం మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కులకోసం పోరాటాలు చేయాలని సి,పి,ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.138 వ మేడే దినోత్సవం సందర్భంగా నారాయణపురం సి.పి.ఐ కార్యలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మఖ్య అతిథిగా వచ్చిన గాలయ్య మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో అమెరికా దేశంలోని చికాగో



నగరంలోని కార్మికులు 8 గంటల పనిదినం కోసం పోరాడుతున్నా సందర్భంలో అక్కడి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించుట మూలంగా వందలాది మంది చనిపోయారని వేలాది మంది క్షతగాత్రులు కాబడ్డారని వారి రక్తపు మడుగుల నుండి పుట్టినటువంటి జెండానే మేడే జెండా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక భాస్కర్, చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ్,పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, నల్లపేల్లి ముత్యాలు, వీరమల్ల యాదయ్య, సుధాకర్, గాలయ్య రమేష్, తదితరులు పాల్గొన్నరు.

## మే 3న తలపెట్టిన రోడ్ షోను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, 01 మే, వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోగల మొగుడంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధులు, నాయకుల సమావేశంలో జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్, రైల్వే బోర్డు మెంబర్ షైక్ ఫరీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మే 3న నిర్వహించ తలపెట్టిన రోడ్ షో కార్యక్రమంపై నాయకులతో చర్చించారు. మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, నాయకులు రోడ్ షోకి హాజరయ్యేలా చూడాలని దిశా



నిర్దేశం చేశారు. రాబోయే 11 రోజుల పాటు ప్రతిరోజు ఇంటింటి ప్రచారం చేపట్టి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# తెలంగాణ రైతు సోదరులారా కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపిద్దాం

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపిద్దాము**

**రైతును రక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం : తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు**

**తూప్రాన్, మే, 1. వెలుతురు:**
తెలంగాణ రైతు సోదరులారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించుకొని రైతులకు సుస్థిర పాలన అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు అన్నారు. బుధవారం ఉదయం తూప్రాన్ లోనీ శివ శివాని ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపిద్దాము అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తెచ్చుకొని రైతును రక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం అని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం 50 శాతం సాగుకు సహాయం అందిస్తున్నామని పేర్కొంటూ 10 ఏళ్లుగా కాలయాపన చేస్తూ రైతులకు బిజెపి ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రైతుల గురించి పట్టించుకోనీ బి.అర్.ఎస్ కు ఓటు అడిగే హక్కు లేదని, కేంద్రంలో బిజెపి రైతులను మోసం చేసినందున అధికారం కోల్పోవడం ఖాయం అని అన్నారు. దేశ వ్యాప్తంగా రైతుల బ్రతుకుల గురించి పట్టించుకోనీ బిజెపి నీ మళ్ళీ ఎందుకు గెలిపించాలని రైతులు ఒకే మాట మీద ఉన్నారని, అలాంటప్పుడు బిజెపి, బి.అర్.ఎస్ లను ఓడించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ తో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్తులను గెలిపించాలని కోరారు. రైతుల ఆదాయం 2022 నుంచి రెట్టింపు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఒక్క చర్య కూడా చేపట్టలేదని బిజెపి పాలన ను దుయ్యబట్టారు. రైతులు పండించిన పంటకు సరైన ఎం.ఎస్.పి ధర నిర్ణయించలేదు, చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. పంట నష్టం జరిగి రైతు నష్టపోతే నష్టపరిహారం కానీ పంట భీమా కల్పించిన పాపన పోలేదని అన్నారు. మహాత్మా గాంధీ



జాతీయ ఉపాధి హామీ పథకం ను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో బి.అర్.ఎస్ పార్టీ అధికార దాహం తో రైతు వ్యతిరేక విధానాలతో నిలువు దోపిడీకి గురయ్యారని పేర్కొంటూ మరోవైపు ప్రాజెక్టులు, కాల్వలని, అభివృద్ధి పనులనీ అవసరాలకు మించి పేదల భూముల్ని గుంజుకొని మార్కెట్ రేటు లో సగం కంటే తక్కువ ఇచ్చి పోలీసులచే కేసులు పెట్టించీ, లాఠీ దెబ్బలు కొట్టించి భయ బ్రాంతులకు గురి చేసి రైతులను రోడ్డు మీదికి ఇడ్చిన బి.అర్.ఎస్ కు గుణపాఠంచెప్పి ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టానికి 10 వేలు పరిహారం ఇస్తానని హామీ ఇచ్చారనీ, ఆగస్టు పదిహేను న రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు కాబట్టి తెలంగాణ రైతులు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం టి.పి.సి.సి అధికార ప్రతినిధి స్పోక్స్ మెన్ పల్లే రాంచందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన్ సాగించిన బి.అర్.ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒక్కటే అని మన భవిష్యత్ గురించి, పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. అనంతరం తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు మాట్లాడుతూ తాను రైతు కుటుంభం నుంచి వచ్చి రైతు బిడ్డ గా అనేక కష్ట నష్టాలో పాలై ఇబ్బందులు ఎదుర్కొన్నా మన్నారు. రైతుల కష్టాలు తొలగాలంటే బిసి ముద్దు బిడ్డ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు, టి.పి.సి.సి అధికార ప్రతినిధి పల్లే రాంచందర్ గౌడ్, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు, కౌన్సిలర్ లయన్ పల్లేర్ల రవీందర్ గుప్త, కుమ్మరి రఘుపతి, బోల్లు నాగులు ముదిరాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమిద్దాం...

**పార్లమెంట్ ఎన్నికల్లో కార్పోరేట్, మతోన్మాద అనుకూల బీజేపీని ఓడిద్దాం...**

**త్యాగాల కొలిమిలో నుండి పుట్టిందే ఎర్రజెండా**

**పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకుంటాం**

**సీఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం**

**జహీరాబాద్, 01మే, వెలుతురు :**
కార్మికులను మోసం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్న కార్పోరేట్, మతోన్మాద అనుకూల బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం జహీరాబాద్ లో నిర్వహించిన మేడే ప్రదర్శన, సభకు ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం హాజరయ్యారు. పెట్టుబడి వర్గాలకు మేలు చేస్తూ కార్మికుల పొట్టగొడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, తమ హక్కుల రక్షణ కోసం పిడికిలి బిగించి అమరులైన పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దామని ఉద్యమాలు చేసి సాధించుకున్న హక్కులను పోరాటాల ద్వారానే కాపాడుకుంటామని అన్నారు. కార్మిక వర్గం కులమతాల కతీతంగా సంఘటితం కావాలన్నారు. పాలకవర్గాలు, పెట్టుబడిదారులు తమ ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని కులం, మతం, ప్రాంతం పేరుట చీల్చేందుకు కుట్రలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

అమెరికాలో 18 గంటల పాటు నిరంకుశంగా పని చేయించే విధానానికి వ్యతిరేకంగా చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు సంఘటితంగా ఉద్య మించిన ఫలితంగానే 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిం దన్నారు. అనేక హక్కులు, చట్టాలు సాధించుకో బడ్డా యన్నారు. కార్మికులు తమ రక్తం చిందించి పోరాడి సాధించిన హక్కులు, చట్టాలను పాలక ర్గాలు కాలరాస్తున్నం దున వాటిని కాపాడుకునేందుకు తిరిగి మనం మేడే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలు సాగించాల్సిన వసరముం దన్నారు. నూతన సరళీకృత ఆర్థిక విధానాల్లో భాగంగా మోడీ ప్రభుత్వం కూడా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారన్నారు. వాటికి వ్యతిరకంగా దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం సంఘటితంగా సమ్మె పోరాటాలు చేసి వత్తిడి పెంచిన ఫలితంగానే మోడీ లేబర్ కోడ్లను అమలు చేయడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, వివిధ యూనియన్ల రంగాల నాయకులు నర్సయ్య, సందీప్ రెడ్డి, నరేష్, గణేష్, యశోద, ఎల్లప్ప, బక్కన్న, పవన్, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**మోడీ సభతో జహీరాబాద్‌లో**

# బిజెపి గెలుపు ఖాయం

**మోడీ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం**

**బిఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టిన మోడీ**

**ప్రతి పక్షాలు రాజ్యాంగం, రిజర్వేషన్లకు సంబంధించి చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టిన మోడీ**

**బిజెపి ఎంపీ అభ్యర్థి బి బి పాటిల్**

**జహీరాబాద్, 01 మే, వెలుతురు :**
రాష్ట్రాన్ని దశాబ్దాల కాలం పాలించిన కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలు ఏమి అభివృద్ధి చేశారని జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, బిజెపి నాయకులు మురళి ప్రశ్నించారు. బుధవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అల్లాదుర్గ్‌లో నిర్వహించిన మోడీ విశాల్ జనసభ విజయవంతం అయ్యిందని, సభ విజయవంతంకు క్రషి చేసిన జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు పేరుపేరున ప్రతీ ఒక్కరికీ హ్రృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మోడీ సభతోనే జహీరాబాద్ లో బిజెపి గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ సభలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మోడీ గంటన్నర మాట్లాడారంటే ఆయనకు ఇక్కడి ప్రజలపై ఉన్న ప్రేమ ఎంత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. మోడీ ఉపన్యాసం వినడానికి ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా కదిలి వచ్చారని తెలిపారు. నరేంద్రమోడీ అన్ని అంశాలను కూలంకుషంగా చెప్పారని, ప్రతి పక్షాలు రాజ్యాంగం, రిజర్వేషన్లకు సంబంధించి చేస్తున్న దుష్ప్రచారాలను మోడీ తిప్పికొట్టారని



వివరించారు. లింగాయత్, ఓబిసీ, ఎస్సీ వర్గీకరణ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రధాని మాట ఇచ్చారని తెలిపారు.
మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం అయ్యాడని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంకు జాతీయ రహదారులు, కేంద్రీయ విద్యాలయం,రైల్వే లైన్ తదితర అన్ని రంగాల్లో మోడీ సహకారంతో అభివృద్ధి చేశామని చెప్పారు. నిమ్జ్ అభివృద్ధి కోసం క్రృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీ విధానాలు అగ్రవర్ణాల ప్రయోజనాలకే అనుకూలం

**బీజేపీ గెలిస్తే రిజర్వేషన్ల ఎత్తివేత అంటూ అర్థరహితంగా కాంగ్రెస్ వ్యాఖ్యలు..**

**రిజర్వేషన్లను ఎత్తేసేదుంటే EWS, మహిళా రిజర్వేషన్లను బీజేపీ ఎందుకు తీసుకొచ్చింది**

**బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్**



**హైదరాబాద్ 01 మే, వెలుతురు :** రిజర్వేషన్లు ఎత్తేసే ఉద్దేశమే బిజెపికి ఉంటే ఈడబ్ల్యూఎస్ మరియు మహిళ రిజర్వేషన్ల ను ఎందుకు ప్రవేశపెట్టేదని దక్షిణాది రాష్ట్రాల బీసీ దళిత ఆదివాసీ మేధావులతో మంగళవారం ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో ప్రముఖులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.. సమావేశ నిర్వాహకులు , బీసీ రాజ్యాధికార సమితు అధ్యక్షులు దాసు సురేశ్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏర్పడిన మొదటి బీసీ కమీషను ( కాకా కాలేల్కర్ ) రిపోర్ట్ ను , 1980 లో మండల్ కమీషన్ రిపోర్ట్ ను తొక్కిపెట్టిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పేదలకోసం కులగణన నిర్వహిస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాలకు అనుకూలంగా ఉన్న ఈడబ్ల్యూఎస్, మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు..? దీనినిబట్టే ఇరు పార్టీలు అగ్రవర్ణ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయే తప్ప పేద బడుగు బలహీన వర్గాల కోసం కాదని స్పష్టం అవుతుందని తెలిపారు.. రాజకీయంగా ఇరుపార్టీలు చేసుకునే అభియోగాలతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఒరిగేదేమీ లేదని గమనించాల్సిందిగా ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. అగ్రవర్ణాల చేతుల్లో ఉన్న పార్టీలు ఆడుతున్న చదరంగంలో పేద వర్గాలను పావులుగా చేసి ఓట్లను రాబట్టాలనే కుట్ర దాగి ఉన్న విషయాన్ని గమనించాల్సిందిగా సహచర సామాజిక ఉద్యమ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు , తెలంగాణ మేధావులు , సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు..

### భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

# గెలుపుకై గడప గడప ప్రచారం

**వెలుతురు న్యూస్ రామన్నపేట:** కొమ్మాయిగూడెం గ్రామంలో 41 బూతులో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముచ్చటకు మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేయాలని ప్రజలని కోరుతూ భువనగిరి బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పేసి



ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోపగోని అశోక్, శక్తి కేంద్ర ఇంచార్జ్ వీరేశం, బిజెపి నాయకులు బెల్లి లింగస్వామి, రేపాక లింగస్వామి, జాల చంద్రయ్య, వెంకటేష్, మచ్చ మహేష్, అశోక్, మృత్యుంజయ, సింహాద్రి ,దామోదర్ రెడ్డి, శంకర్ రెడ్డి, గణేష్, మహేందర్ రెడ్డి, రాజయ్య, పోషగోని నరసింహ, జంగయ్య రేపాక శివ, తదితరులు పాల్గొన్నారు.

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

# మే డే ఉత్సవాలు

**వెలుతురు నారాయణఖేడ్ మే 01:** సంగారెడ్డి జిల్లా :- నారాయణాఖేడ్ లోని ప్రభుత్వహాస్పిటల్ మరియు ఆర్టీసీ మరియు సివిల్ సప్లైన్ గోదాం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 138వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ






జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సంర్భంగా,ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి సిపిఐ నాయకులు ఆనంద్ మాట్లాడుతూ 1886 లో అమెరికా దేశంలోనీ చికాగో నగరంలోని కార్మికులు 8గంటల పని దినం కోసం పోరాడుతున్న సందర్భంలో అక్కడి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించుట మూలంగా వందలాది మంది చనిపోయారని,వేలాదిమంది క్షతగాత్రులు కాబడ్డారని వారి రక్తపు మడుగుల నుండి పుట్టినటువంటి జెండానే ఎర్రజెండా అని అన్నారు ఈ దేశంలో 1925 లో ఏఐటీయూసీ ఏర్పాటు నుండి నేటి వరకు ప్రజా, కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు గత పది సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం భజనలకే పరిమితం అవుతున్నదని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మత ఘర్షణలకే ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ హాస్పిటల్ యూనియన్ అధ్యక్షులు శంకర్ శ్రీనివాస్ నరసమ్మ బాలమణి అశోక్ బాగయ్య సత్తయ్య హమాలి యూనియన్ నాయకులు పాండు కిష్టయ్య సాయిలు సంగమేశ్వర్ ఆర్టీసీ యూనియన్ అధ్యక్షులు రాజు కృష్ణ ఆర్టీసీ కార్మికులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తుల కలలను సాకారం చేస్తా

**జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్..**




**సంగారెడ్డి 01 మే, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా, సదాశిపేట పట్టణ స్థానిక కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని నిర్వహించిన సమావేశంలో జహీరాబాద్, మెదక్ పార్ల మెంట్ నియోజకవర్గాల నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో

జహీరాబాద్, మెదక్ పార్లమెంట్‌లలోని 14 నియోజక వర్గాలలో ప్రజలకు ధైర్యాన్ని నింపిన, భరోసా చెప్పిన చెరుకు రైతు గుర్తు ఈరోజు మళ్లీ జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడానికి, రైతులకు భరోసా ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులకు వారి కలలను సాకారం చేయడానికి జహీరాబాద్ ,మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా చెరుకు రైతు గుర్తుతో బరిలో ఉన్న న్యాయ వాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పటిష్టమైన నిర్ణయాలతో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు.

ఈ యొక్క సమావేశంలో శ్రీ నూతన గౌడ సంఘం యూత్ ప్రెసిడెంట్ ఎర్ర విగ్నేశ్వర్ గౌడ్, ప్రముఖ నాయకుడు లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు గోపాల్ నేత, ప్రశాంత్, కోవూరి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ మజార్ మరియు యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






### తూప్రాన్‌లో ఏఐటియుసి హమాలీ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా మేడే వేడుకలు

**జండా ఎగరేసి మేడే కార్మిక ఉత్సవాలు**

**తూప్రాన్, మే, 1. వెలుతురు:** తూప్రాన్ ఏఐటియుసి హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సహచర కామ్రేడ్స్ అందరికి విప్లవాభివందలు తెలిపారు. మే 1న, ఏఐటీయూసీ 138 వ ఆవిర్భావ దినోత్సం జండా ఎగరేసి పరస్పరం శుభాకంక్షాలు తెలుపుకున్నారు. ఈనాడు దేశ వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆవిర్భావా దినోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ తెలిపారు. అన్ని జిల్లాలో మన సంఘాల నాయకత్వంలో ఎర్ర ఏఐటీయూసీ జండాలు అగురవేసి సభలు సమావేశాలు నిర్వహించి మేడే వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎస్.బాల్ రాజు, రామారావు, శంకర్, చంద్రం, యాదగిరి, శ్రీశైలం, వెంకటేష్, నెల్లూరు, కృష్ణ, మల్లేష్, జైపాల్, గోపాల్, బాలేష్, గణేష్, దుర్గయ్య, కుమార్, రాజు, స్వామి, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణ, శ్రీశైలం, మహేష్, జై హింద్, రాజు, స్వామి, విట్టల్, నర్సింలు, రమేష్, శంకర్, వెంకటేష్, మహేందర్, శ్రీనివాస్, రవి, ఆంజనేయులు, మహేందర్, వెంకటేష్, కాంతు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.







# బిఆర్ఎస్ వదిలి వెళ్ళేది స్వార్థ నాయకులు మాత్రమే, ప్రజలు కాదు

**కొందరు బిఆర్ఎస్ నాయకులు తమ సొంత స్వార్థాల కోసం వేరే పార్టీలోకి వెళ్తున్నారు**

**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలు వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటేయ్యండి**

**హామీలు రానివారు బిఆర్ఎస్‌కు ఓటేయ్యండి**

**జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**


**జహీరాబాద్, 01 మే, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంగం మండలంపరిధిలోని చిల్లపల్లి, చిల్లపల్లి తండా, సిద్దాపూర్, భోజ్యానాయక్ తండా, వనంపల్లి, కక్కారవాడ గ్రామాలలో పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కారు గుర్తుక ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...మీ మండలంలోని కొందరు నాయకులు ఇన్ని రోజులు మన పార్టీలో పదవులు అనుభవించి ఇప్పుడు వారి సొంత స్వార్థాల కోసం వేరే పార్టీలోకి వెళ్తున్నారు అని వెళ్ళేది నాయకులు మాత్రమే ప్రజలు కాదు మన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండదండగా ఉన్నారన్నారు. నాతో ఉన్న నాయకులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉండి వారికోసం ఏమి చేయడానికైనా ఎక్కడికి వెళ్ళడానికైనా నేను సిద్ధంగా ఉన్నానని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎవరికైనా వస్తే రైతు రుణమాఫీ అయిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి కాని వారు మా కారు గుర్తుకు ఓటెయ్యండి, 2500 మహిళలకు వచ్చినవారు కాంగ్రెస్కు ఓటెయ్యండి రానీ వారు మా కారు గుర్తుకు ఓటు వేయండి, 4000 పింఛన్ వచ్చినవారు కాంగ్రెస్కు ఓటు వేయండి రానీ గారు మా కారు గుర్తుకు ఓటు వేయండి అని చెప్పారు. ఎంపీ ఎలక్షన్లో ఓటు వేస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఆధార్ కార్డు ఫోటోలు అడుగుతున్నారు. వీరు ఇచ్చేది ఉంటే మొన్న ప్రజాపాలన దరఖాస్తులలో అన్ని ఇచ్చాము కదా అందులో నుంచి ఇవ్వచ్చు కదా అని ప్రశ్నించారు. మీరు ఏది ఇచ్చేది లేదు పోయేది లేదు ఎన్నికల కొరకు అని ప్రలోభాలు పెడుతున్నారని ప్రజలకు తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో వారితో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా డి సి ఏం ఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్, రైల్వే బోర్డు మెంబర్ షైక్ ఫరీద్, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ ఆలయ ఛైర్మన్ నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్ లు ప్రభు పటేల్, బస్వరాజ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, ఫరూక్ పటేల్, సంగారెడ్డి, కిషన్ నాయక్ ఆయా గ్రామల సర్పంచులు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### టెన్త్ ఫలితాల్లో తక్కువ మార్కులు రావటంతో

# మనస్థాపం చెంది బాలుడు అదృశ్యం

**మిస్సింగ్ కేసు నమోదు చేసిన జహీరాబాద్ రూరల్ పోలుసులు**

**జహీరాబాద్, 01 మే, వెలుతురు :** మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షలలో తక్కువ మార్కులు రావటంతో మనస్థాపం చెంది జటోత్ పృథ్వి (17) తండ్రి గణేష్ ఇల్లు వదిలి వెళ్లిపోయిన సంఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అర్జున్ నాయక్ తాండా లో జరిగింది. బాలుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జహీరాబాద్ రూరల్ పోలీసులు తెలిపారు. కేసుకు సంభందించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం....అర్జున్ నాయక్ తాండాకు చెందిన జటోత్ పృథ్వి (17) పెద్దాపూర్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో పదవ తరగతి చదివే వాడని నిన్న వచ్చిన 10వ తరగతి ఫలితాలో అతనికి 8.7 గ్రేడింగ్ వచ్చినదని అలాగే వారి కుటుంబ సభ్యులలో మిగతా పిల్లలకి 9 కంటే అధిక గ్రేడింగ్ వచ్చినందున తక్కువ మార్కులు వచ్చాయని మనస్థాపం చెంది మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా బ్యాగు తీసుకుని ఎటో వెళ్ళియాడు. నిన్నటి నుంచి ఇప్పటివరకు బంధువుల వద్ద చుట్టుపక్కల వెతికిన జాడ తెలియ పోవడం వల్ల అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా ఈరోజు సాయంత్రం జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేయనైనది వారు తెలిపారు. ఫొటోలో తెలిపిన బాబు కనబడినచో జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కి తెలియచేయగలరని జహీరాబాద్ రూరల్ ఎస్ ఐ కోరారు.






## రామన్నపేట మండలంలో
# ధర్మ రక్ష నిధి సేకరణ

**వెలుతురు న్యూస్, రామన్నపేట:**
మండలంలో ధర్మ రక్షా నిధి సేకరణ ప్రతి సంవత్సరం ,ప్రస్తుత సంవత్సరం కూడా నీది సేకరణ లో భాగంగా మండలంలోని కొంతమంది ప్రముఖుల నుండి నిధి సేకరణ చేయడం జరిగింది. సహకరించిన గౌరవనీయులైన దాతలు: దోగిపర్తి సుభాష్ గారు, భాష కర్ల నరేందర్ రెడ్డి, కొంగరి వెంకటేశ్, రాపోలు స్వామి, వనం అంజయ్య, జంగిలి సత్యనారాయణ బిజెపి ప్రధాన కార్యదర్శి, బెజ్జంకి శివ బిజెపి సహాయ కార్యదర్శి, కర్నాటి కార్తీక్ శర్మ, శ్రీ హిందూ కళాశాల, కన్నెగంటి వెంకటేశ్వర చారి (సింగిల్ విండో డైరెక్టర్) సహాయ సహకారాలు అందించారు. ధర్మ రక్ష నిధి మొత్తము VHP భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ గరిశెట్టి శేఖర్ సమర్పించడం జరిగింది.

ఇట్టి సహకారము అందించిన పై గౌరవనీయులకు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ నిధి సేకరణకు కృషి చేసిన వారు రామన్నపేట ప్రఖండ అధ్యక్షు లు శ్రీనివాస్ నోముల, రామన్నపేట బజరంగ్దళ్ అధ్యక్షులు పుట్ట బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యన్ని కూనీ చేస్తున్న కేంద్రంలోని
# బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం..

**సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం, పలు బస్తీల్లో బుధవారం మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోర్టులను తెచ్చి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ శ్రమ దోపిడీ దొంగలకు




అండగా ఉంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే 'మే డే' అమరవీరులకు నిజమైన నివాళి అన్నారు. దేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా పెరిగిందని అన్నారు. వారి ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే కాకుండా కరోన కాలంలో పీఎం నిధి ఫండ్ లక్షల కోట్లు మాయం చేశారని పేర్కొన్నారు. దేశం మొత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే కోట్లు మాయం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలకు బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి బీజేపీతో ప్రమాదం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సయ్య, శ్రీధర్, రాజులు, పి. శంకర్, చైతన్యరెడ్డి, నగేష్ సతీష్, సుగుణ, ఆనంద్, స్వామి, భాష, లేజర్, జగన్, మోహన్ రావు, మల్లేష్, లక్ష్మీ, హరిదాస్, సుధాకర్, సునీల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

**బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్**

**వెలుతురు, యాదగిరిగుట్ట:**
భారత జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణంలో రెండో విడత ప్రచారంలో భాగంగా బుధవారం గుండ్లపల్లిదుర్గమ్మ గుడి నుండి యాదగిరిపల్లి వరకు మెయిన్ రోడ్‌లో పెద్ద ఎత్తున కార్యకర్తలు భారీగా ఎత్తున ప్రచారం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ యాదాద్రి ని 1300 కోట్లు పెట్టి అభివృద్ధి చేశారని చెప్తున్నారు కానీ స్థానికులకు ఉద్యోగ ఉపాది అవకాశం లేకుండా రోడ్డున పడేశారని ఆవేదన



వ్యక్తం చేశారు . మున్సిపల్ లో ఉన్న సమస్యలు ఇప్పటి లాగానే ఉన్నాయ్ అన్నారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధానమంత్రి అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచార నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ భువనగిరి శ్యాంసుందర్ పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్ , బోడ రాధ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జెల్లా భాను , కార్యదర్శులు జంపాల శ్రీను , దొమ్మట ప్రభాకర్ , నల్లవాసు దేవరెడ్డి ,బీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు %దీజేవీ% పట్టణ ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్ గారు మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు రంగా రేఖ గారు బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్ , ఆకుల దేవేందర్ బెలిడే అశోక్, నెమ్మోజు నరేష్, జి నరేష్ , కడునూరి నవీన్, రంగసత్యం జగిని నవీన్ ,బొమ్మగాని రాజమణి, గుర్రం వసంత ,జవహర్ ,సందశివ ,శరత్ రెడ్డి ,కాలూరి విజయ్ ,బొజ్జ శివ , గోపాల ప్రవీణ , దొమ్మట నరేష్ , గోగికర్ శివ, శ్రీను ,ఎరుకల చైతన్య ,సంద ప్రవీణ్ ,కర్రే శ్యామ్ ,సుధగని శివ, శ్రీనివాస్,అలేటి కర్ణ ,గడ్డమీది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

**ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్**

**హైదరాబాద్,మే1(వెలుతురు):**
లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో నాలుగో దశలో ఎన్నికలు మే 13న జరుగనున్న విషయం తెలిసిందే. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వడగాలులు, ఎండల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు పోలింగ్ సమయాన్ని ఈసీ పెంచింది.

# ప్రధాని మోదీ హయాంలో కాశ్మీర్‌లో ప్రశాంతత

**కూకట్‌పల్లి రోడ్ షోలో ఈటల రాజేందర్**



**కూకట్‌పల్లి, వెలుతురు:**
కాంగ్రెస్ పాలనలో బాంబుల మోతలు, బుల్లెట్ల గాయాలు, స్కాములు, అరెస్టులు ఉండేవని నేడు ప్రధాని మోడీ పాలనలో జమ్మూ కాశ్మీర్ లో సైతం ప్రశాంతత నెలకొందని మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కెపిహెచ్బి కాలనీ ఒకటవ రోడ్డు నుండి వేంకటేశ్వర స్వామి టెంపుల్ బస్ స్టాప్ వరకు ఈటల భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో భారీ ఎత్తున బిజెపి శ్రేణులు అభిమానులు ప్రజలు హాజరయ్యారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ

ఆర్థిక మంత్రిగా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా తాను చేసిన పని ప్రజలందరికీ తెలుసు అన్నారు. కేసీఆర్ మన విశ్వాసాలను అవహేళన చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2019 లో ఇలానే మాట్లాడితే కర్రు కాల్చి వాతపెట్టారని మళ్ళీ అదే పరిస్థితి వస్తుంది జాగ్రత్త అని హెచ్చరించారు. రేవంత్ వచ్చి నాలుగు నెలలు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.

మళ్ళీ మోసపు మాటలతో మాయచేయాలని చూస్తే ప్రజల ఆగ్రహం చవిచూడక తప్పదన్నారు. ఆడ బిడ్డలకి 2500, పెళ్లికి తులం బంగారం ఇవ్వలేదని పెన్షన్ పెంచలేదని, కొత్త పెన్షన్, కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రశ్నించారు. తలకాయ కిందపెట్టి కాళ్ళు పైకి పెట్టి జపం చేసినా రాహుల్ ప్రధాని కాలేరని అన్నారు. ఓట్ల కోసం రాజీపడి ప్రజల ప్రాణాలు బలి తీసుకున్న పార్టీ కాంగ్రెస్ అయితే ఇటుకతో కొడితే రాయితో కొడతా అని సర్జికల్ స్ట్రైక్ చేసిన నాయకుడు మోదీ అన్నారు. గుళ్లను కూల్చిన మాట వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. ఆ రామాలయం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారు. అలాంటి ఆలయాన్ని అందరిని ఒప్పించి కట్టిన గొప్ప నాయకుడు మోదీ అన్నారు. మోదీ హయాంలో తలెత్తుకునే పాలన సాగుతుందని మన దేశంలోనే కాదు అమెరికా సెనేట్ లో మోడీ మాట్లాడుతుంటే నిలబడి చప్పట్లు కొట్టారు అంటే మన దేశ గౌరవం ఎంత పెంచారో అర్థమవుతుందన్నారు. ఈ దేశం సురక్షితంగా ప్రశాంతంగా ఉండాలి అంటే అభివృద్ధి కొనసాగాలంటే మోదీ మళ్ళీ గెలవాలన్నారు. తాను ఎంపీ అయితే నేరుగా మోదీ దగ్గరకి వెళ్ళి మల్కాజ్గిరికి కావల్సింది తీసుకువస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్, మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, పాపయ్యగౌడ్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి అభివృద్ధి చెందాలంటే
# సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి..

**కూకట్‌పల్లి మూసాపేట రోడ్ షోలో సిఎం రేవంత్ రెడ్డి**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పట్నం సునీత మహేందర్ రెడ్డిని పార్లమెంటుకు పంపించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేటలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రోడ్ షోలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మూసాపేట మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. కేసీఆర్ కుట్ర చేసి నా ఇంటి తలుపులు బద్దలు కొట్టి 2018లో కొడంగల్ లో తనను ఓడించిన తిరిగి మూడు నెలల్లో మల్కాజ్ గిరి ఎంపీగా నిలబడితే కూకట్ పల్లి ప్రజలు నాకు అండగా నిలబడి గెలిపించారని పేర్కొన్నారు. కాబట్టే సోనియా గాంధీ పీసీసీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో 4 కోట్ల ప్రజలు కేసీఆర్ ను బంగాళాఖాతంలో కలిసి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చారని అన్నారు. 26 కులాలను బీసీల్లో చేర్చే బాధ్యత తనదని అన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. మోదీ, కేడీ కలిసి 1200 రూపాయలకు సిలిండర్ రేటు పెంచితే కాంగ్రెస్ ప్రభుత్వం 500 లకే ఇస్తుందన్నారు. మీ ఇంటికి తాగునీరు ఉచితంగా ఇవ్వాలంటే, సమస్యలు తీరాలంటే సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతంలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చిన వారి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కేసీఆర్, మోదీ పదేళ్ళు అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు



మెట్రో నూతన లైన్, మూసీ ప్రక్షాళనకు కూడా నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు.

ఢిల్లీ నుంచి మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు తెచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. ఉచిత ప్రయాణం ఇచ్చిన కాంగ్రెస్ కు ఓటేస్తారా? గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఓటేస్తారా..? సునీతా మహేందర్ రెడ్డిని ఎంపీగా పంపిస్తే మీ సమస్యలను పరిష్కరిస్తానని సునీతా మహేందర్ రెడ్డికి వేసే ప్రతి ఓటు రేవంత్ రెడ్డికి వేసినట్లేనని బీజేపీకి పడే ఓటు గాడిద గుడ్డుకు వేసే ఓటు అన్నారు. ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే కూకట్ పల్లికి న్యాయం జరిగేది మల్కాజ్ గిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డికి లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వాలి" అని కోరారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, శేరీ సతీష్ రెడ్డి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పునరుద్ధరణకై బిజెపిని ఓడిద్దాం..

**మంద పవన్ సీపీఐ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దిపేట**

**మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి**

**జిల్లా కేంద్రంలో ఘనంగా 138 మే-డే వేడుకలు**

**సిద్దిపేట టౌన్, వెలుతురు మే 01:**
మే డే స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ కర్షకులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

బుధవారం రోజున138వ మేడే సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది ఎడ్ల గురువారెడ్డి భవన్ వద్ద కిష్టపురం లక్ష్మణ్ జెండా ఆవిష్కరించగా పలు చోట్ల ఏఐటీయూసీ నాయకులు జెండాలు ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు.. అనంతరం ఎడ్ల గురువారెడ్డి భవన్ నుండి బస్టాండ్ మీదుగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు పెద్ద సంఖ్యలో ఏఐటీయూసీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి మార్కెట్ వద్ద మేడే కార్యక్రమాన్ని జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మంద పవన్ కిష్టపురం లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు అమెరికా నగరం హే



మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు పోలీసులు జరిపిన తుపాకుల కాల్పుల్లో చనిపోయిన వారి రక్తం తలసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసౌమ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని అన్నారు పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు హమాలి ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిపిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని తగ్గించాలని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని అన్ని రకాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్ కర్ణాల చంద్రం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న నేవి అధికారులు

**వెలుతురు, యాదగిరిగుట్ట:**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని నేవీ అధికారులు కుటుంబ సమేతంగా బుధవారం రోజున దర్శించుకున్నారు. రాజేష్ పెండర్కర్ ఫ్లాగ్ కమాండర్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్(తూర్పు ప్రాంతం) రావ్నిష్ సేథ్ రేర్ అడ్మిరల్ స్టేషన్ కమాండర్‌లు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు వారికి ఘనంగా ఆలయ సాంప్రదాయానుసారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు . వేద పండితులచే వేద ఆశీర్వచనం అర్చకులు అందించగా.ఆలయ ఈవో భాస్కర్ రావు వారికి స్వామివారి లడ్డు ప్రసాదంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని కూడా అందజేశారు...ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ శ్రీ రాజేష్ మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన ఈ క్షేత్రమును దర్శించి శ్రీ స్వామి వారి ఆశీస్సులు పొందడము పూర్వజన్మ సుకృతముగా భావిస్తున్నామని అన్నారు. మాడవీధులు ఆలయ పరిసర ప్రాంతములు తిరిగి పరిశీలన చేసారు. ఈ సంధర్భముగా ఆలయ విశిష్టతను, పునర్నిర్మాణ వివరములు కార్య నిర్వహణాధికారి నేవి అధికారులకు వివరించారు.నేవి అధికారులు ఆలయ నిర్వహణ తీరు పట్ల ఈఓభాస్కర్ రావు ఆలయ అధికారులను అభినందించారు .





# కొత్తగా... పండగలా...



సంప్రదాయ వేడుక లేదా పండగ అనగానే పట్టు లంగా ఓణీ తలపుకు వచ్చేస్తుంది. ఎప్పుడూ ఒకే టైప్ డ్రెస్ కోడ్ అనే నేటితరానికి మరికొంచెం కొత్తగా, మరింత ఆకర్షణీయంగా ఉండేలా ఇలాంటి డిజైన్ లెహంగా, దుపట్టాలను ఎంపిక చేయచ్చు. అయితే, కలర్ కాంబినేషన్స్, అలంకరణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్లెయిన్ కలర్స్ అయినా కట్, కుట్టుతో ఇలాంటి కాంబినేషన్ ఆకట్టుకుంటుంది. సంప్రదాయ రంగులు అయితే పెద్ద పెద్ద ఆభరణాలు ధరించినా అందంగా కనిపిస్తారు. అదే, స్పెషల్ అనిపించే గ్రే, లైట్ క్రీమ్, సియాన్.. వంటి రంగులకు ఆభరణాల అలంకరణ అంతగా నప్పవు. డిజైన్‌లో ఉన్న తేడాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఇతర అలంకరణపై దృష్టి పెట్టాలి.

ఆకాశం నుంచి నక్షత్రాలు తెచ్చి అల్లినట్టుగా...భూమ్మీద ముగ్గులు తెచ్చి అద్దినట్టుగా... తోకాడించే గాలిపటాల నుగగనానికి పంపినట్టుగా...అంతా పండగలా.. కానీ, కొంచెం కొత్తగా! తెలుగింటి విరిబోణి కట్టు లంగా ఓణీ.

లేత గులాబీని తలపించే బీజ్ టుల్ లెహెంగా, దాని మీద ఆలోవర్ సీక్వెన్ వర్క్ అబ్బురపరుస్తుంటుంది. దీనికి లేత నీలం రంగు కట్‌వర్క్ దుపట్టా, సీక్వెన్ బ్లౌజ్ ఆకర్షణీయంగా రూపుకట్టింది.

గ్లాస్ బీడ్స్, ముత్యాలు, జర్దోసీల కలయికతో ఎంబ్రాయిడరీ చేసిన రా సిల్క్ లెహెంగా, జాకెట్టు గ్రాండ్‌గా కనువిందు చేస్తుంది. దీనికి రెడ్ కలర్ కట్‌వర్క్ నెటెడ్ దుపట్టా జత చేయడంతో చూపులను కట్టడి చేస్తుంది.

సంప్రదాయ వేడుకలకు చిరునామాగా నిలుస్తాయి ఎరుపు, పసుపు రంగులు. ఎరుపు రంగు రా సిల్క్ మీద సీక్వెన్స్ వర్క్, జియోమెట్రికల్ ప్యాటర్న్ బ్లౌ, కట్‌వర్క్ దుపట్టా లుక్‌ని అందంగా మార్చింది. బెల్ట్ భాగం ప్రత్యేకతను నిలుపుతోంది.

ఫాయిల్‌ప్రింటెడ్ రా సిల్క్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన లెహెంగా ఇది. దీనికిజర్దోసీ వర్క్ చేసిన బ్లౌజ్‌ని జత చేయడంతో యంగ్ లుక్‌ని మరింత ఆకర్షణీయంగా మార్చేసింది. ఇదే రంగు సీక్వెన్ కట్ వర్క్ దుపట్టాతో లుక్ మరింత ఆకర్షణీయంగా మారింది.

జర్దోసీ, గ్లాస్ బీడ్స్‌తో ఎంబ్రాయిడరీ చేసిన పసుపు లెహెంగా పండగ సమయంలో ధరిస్తే చూపు తిప్పుకోనివ్వదు. లెహెంగా అంచు రంగును పోలిన నీలాకాశపు కట్ వర్క్ దుపట్టా మింట్ రా సిల్క్ డిజైనర్ బ్లౌజ్ లెహంగాకి పర్‌ఫెక్ట్ మ్యాచ్.

ముదురు ఎరుపు లంగా, జాకెట్టు దానికి క్రీమ్ కలర్ దుపట్టా సరైన కాంబినేషన్. అయితే ఇందుకు ఫ్యాబ్రిక్ ఎంపికలో జాగ్రత్త తీసుకోవాలి. బీజ్ టుల్ లెహెంగా మీద ఆలోవర్ సిక్వెన్ వర్క్, జియోమెట్రికల్ ప్యాటర్న్ బ్లౌజ్, కట్‌వర్క్ నెటెడ్ దుపట్టా కళను రెట్టింపు చేస్తుంది.









## లక్ష్మీ కాసుల గలగలలు

### ప్రతీ ఏటా కాసు

శ్రావణమాసం వ్రతానికి ప్రతియేటా లక్ష్మీ కాసును కొనడం ఆనవాయితీగా ఉంటుంది చాలామందికి. ఈ కాసులు కొన్ని పోగయ్యాక వాటితో సింపుల్ డిజైన్స్ చేయించుకోవచ్చు. ఇవి ప్లెయిన్ శారీస్, అనార్కలీ వంటి వాటి మీదకూ ధరించవచ్చు.

### మామిడి కాసులు

మామిడి పిందెల రూపంలో ఉండే కాసులను కూడా ఇప్పుడు తయారు చేస్తున్నారు. వీటిని మ్యాంగోమాల అంటారు. మన సంప్రదాయ వేడుకల్లో మామిడితో ఉన్న అనుబంధం వర్ణించలేనిది. అందుకే



మామిడి పిందెల డిజైన్లు గల జరీ చీరలు, ఆభరణాలు ఎప్పుడూ గ్రాండ్‌గా ఉంటాయి. కనీసం 25 పైసలంత సైజ్‌లో ఉండే కాసులతో తయారయ్యే మాల 30 నుంచి 300గ్రాముల దాకా బరువు ఉంటున్నాయి.

### డైమండ్స్‌కు కాసుల జత

కాసు హారానికి ఫ్లాట్ డైమండ్స్, సింగిల్ కట్ డైమండ్స్, కెంపులు, పచ్చలు, ముత్యాలతోనూ... ఇలా కంటెంపరరీగా డిజైన్ చేయించుకోవచ్చు. జూకాలు, గాజులు కూడా కాసులతో చేయించుకుంటే పట్టు చీరల మీదకు ఈ డిజైన్ ఆభరణాలు బాగా నప్పుతాయి. వివాహ వేడుకలకు పట్టు చీరల మీదకు కాంబినేషన్‌గా ఎంత హెవీగా ఆభరణాలు వేసుకున్నా అందంగానే ఉంటుంది. వాటిలో బామ్మల కాలం నాటి లక్ష్మీ కాసుల మాలలు/ హారాలు మాత్రం ఎప్పుడూ సవ్వడి చేస్తూనే ఉన్నాయి. అందుకే కాసుల పేరు అనేది ఆధునిక మహిళల మెడలోనూ గలగల మంటోంది.

## ఈ బ్యాగ్ ధరెంతో తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే!

హాంగ్‌కాంగ్‌లో క్రిస్టీస్ అనే సంస్థ నిర్వహించిన వేలంలో 2కోట్ల 57లక్షల రూపాయలు చెల్లించి మరీ బ్యాగును ఆమె సొంతం చేసుకున్నారు. అది ప్రఖ్యాత ఫ్రెంచ్ లగ్జరీ ఫ్యాషన్ హౌజ్ 'హెర్మ్స్'కు చెందిన బిర్కిన్ బ్రాండ్ బ్యాగు. హ్యాండు బ్యాగుల తయారీ కోసం ప్రత్యేకంగా మొసళ్లను పెంచి మరీ వాటి చర్మంతో బ్యాగులు, పర్సులు తయారు చేసే హెర్మ్స్ కంపెనీ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు ఉన్నారు. విక్టోరియా బెక్‌హామ్ నుంచి అమెరికన్ టీవీ నటి కిమ్ కర్దాషియన్ వరకు ఎంతో మంది సెలబ్రిటీలు తమ చేతిలో ప్రఖ్యాత హెర్మ్స్ బ్రాండ్ బ్యాగు ఉండాలని పోటీ పడి వాటిని సొంతం చేసుకుంటారు. బిర్కిన్ బ్యాగు ప్రారంభ ధర 7 వేల డాలర్లకు తక్కువగా ఉండదు.



ప్రస్తుతం ఆసియన్ మహిళ సొంతం చేసుకున్న బ్యాగును హిమాలయన్ నీలో మొసలి చర్మంతో తయారుచేశారు. అరుదైన 245.. 18 క్యారట్ వైట్ గోల్డ్ డైమండ్స్‌తో పొదగబడిన లాక్‌తో రూపొందిన గ్రేడియన్ కలర్ బ్యాగును సొంతం చేసుకోవడానికి ఎంతో మంది ఫ్యాషన్ ప్రియులు పోటీ పడటంతో చరిత్రలో అత్యంత ఎక్కువ ధరకు అమ్ముడుపోయిన బ్యాగుగా రికార్డుకెక్కిందని క్రిస్టీస్ నిర్వాహకులు తెలిపారు.

## వాష్ కరో.. షైన్ కరో..

**బుర్ఖాల కోసం ప్రత్యేక లిక్విడ్ వాష్...**
**సృష్టించిన అక్కాచెల్లెళ్లు**
**దేశంలోనే తొలి ఉత్పత్తిగా వెల్లడి**

అన్ని వస్త్రాలూ ఒకలా ఉండవు. అలాగే అన్నింటికి ఒకే రకమైన వాషింగ్ ఉత్పత్తులూ పనికిరావు. ముఖ్యంగా ఖరీదైన ఫ్యాబ్రిక్స్ ఉపయోగించి రూపొందించే దుస్తుల కోసం మరింత జాగ్రత్తగా వాషింగ్ ఉత్పత్తులను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బుర్ఖాల కోసం నగరానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఓ వైవిధ్యభరితమైన వాషింగ్ లిక్విడ్‌ని రూపొందించారు.

'డార్క్ కలర్ బుర్ఖాలు, వెయిల్స్, స్టోల్స్... వంటివి కొంత కాలం తర్వాత రంగులను కోల్పోయి కళావిహీనంగా మారుతున్నట్టు మా కాలేజ్ డేస్‌లో స్వయంగానూ, స్నేహితుల అనుభవాల ద్వారా గుర్తించాం. అప్పుడే వాటికి సరైన క్లీనింగ్ డిటర్జెంట్ మార్కెట్లో లభించడం లేదని అర్థమైంది' అంటూ చెప్పారు మసరత్ ఖాటూన్, మెహనూర్ ఖాటూన్. నగరానికి చెందిన ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లు చదువు పూర్తయిన తర్వాత ఇదే అంశంపై చేసిన మార్కెట్ స్టడీ కూడా ఈ విషయాన్నే నిర్ధారించడంతో... వాషింగ్ ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించాలనుకున్నారు. ఒక సమస్యకు పరిష్కారంతో మార్కెట్లోకి ప్రవేశించాలనుకున్న వీరికి అప్పటికే కెమిస్ట్ అయిన తండ్రి సహకారం కూడా తోడైంది.



'ఖరీదైన డిజైనర్ వేర్ గాఢమైన రసాయనాలతో తయారైన ఉత్పత్తుల వాడకం కారణంగా కాంతిహీనంగా మారుతున్నాయి. త్వరగా ఫేడ్ అవుతుండటంతో స్టోల్స్ తదితర వస్త్రాలను మహిళలు రెగ్యులర్‌గా వినియోగించలేకపోతున్నారు. బుర్ఖాకు వాడే క్లాత్ చాలా సాఫ్ట్‌గా ఉంటుంది. కెమికల్‌తో తయారైన లిక్విడ్ వినియోగిస్తే త్వరగా చిరిగిపోవడం, షేడ్ అవడం జరుగుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఈ వుర్ఖా వాష్ రూపొందించాం' అని చెప్పారు. బేగంపేటలోని మ్యారీగోల్డ్ హోటల్‌లో బుధవారం దీనిని విడుదల చేసిన సందర్భంగా వీరు మాట్లాడుతూ... ప్రస్తుతం లిక్విడ్ రూపంలో విడుదల చేస్తున్నామని, త్వరలోనే బాటిల్స్ రూపంలోనూ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ ఉత్పత్తికి సంబంధించి రిసెర్చ్, ప్రయోగాలన్నీ చండీఘడ్‌లో చేశామని, నగరంలో తయారీ జరుగుతోందన్నారు. బుర్ఖాలకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన తొలి వినూత్న వాషింగ్ ఉత్పత్తిగా వీరు పేర్కొన్నారు.

## మీ లుక్ ఇలా మార్చుకోండి

ఎత్తు తక్కువ ఉన్నవారు పొడవుగా కనిపించాలన్నా, సన్నగా ఉన్నవారు కొంచెం బొద్దుగా కనిపించాలన్నా ఈ చిన్న చిన్న కిటుకులు పాటించాలి. ఎత్తు తక్కువ ఉన్నవారు చిన్న అంచు(బార్డర్) లేదా అసలు అంచు లేని చీరలు కట్టుకుంటే పొడువుగా కనిపిస్తారు. చర్మరంగుకు దగ్గరగా ఉండే రంగు దుస్తులను ధరిస్తే మీ రూపం పొడువుగా కనిపిస్తుంది. సన్నగా ఉన్నవారు అలంకరణలు ఎక్కువ ఉన్న అంటే గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ చేసిన దుస్తులు, చీరలు కట్టుకుంటే ఆకర్షణీయంగా కనిపిస్తారు.నలుపు, ఎరుపు, నీలం.. వంటి బాగా ముదురు రంగు దుస్తుల మీదకు బంగారు ఆభరణాలు ధరిస్తే అందం రెట్టింపు ఆకర్షణీయంగా కనిపిస్తుంది. బొద్దుగా ఉన్నవారు చర్మం రంగు దుస్తులు ధరిస్తే మరింత లావుగా కనిపిస్తారు.బొద్దుగా, ఎత్తు తక్కువ ఉన్నవారు చారల దుస్తులు, చీరలు ధరించాలంటే.. నిలువు చారలున్నవి ఎంచుకోవాలి.



# ఎంపిగా గెలిపిస్తే మంత్రిగా సేవలందిస్తా

### ప్రత్యేక హోదా సాధించి తీరుతా - కడప జిల్లా ప్రచారంలో వైఎస్ షర్మిల

**కడప,మే1(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల అధినేతలు క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను కడప ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో మంత్రిని అవుతానని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా సాధిస్తానని స్పష్టం చేశారు. బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. వైఎస్ఆర్‌కు జగన్ వారసుడు ఎలా అవుతాడని షర్మిల ప్రశ్నించారు. వైఎస్ఆర్ ఆశయాలను ఒక్కటి అమలు చేశాడా? అని అడిగారు. అధికారంలో ఉండి రైతులను అప్పుల పాలు చేశాడని విరుచుకుపడ్డారు. 'వైఎస్ఆర్ హయాంలో వ్యవసాయం పండగ. నేడు రాష్ట్రంలో అప్పు లేని రైతు లేడు. పంట నష్ట పరిహారం అని మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని ఛీట్ చేశాడు. నిరుద్యోగ బిడ్డలను వంచనకు గురిచేశాడు. 2.35 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని చెప్పి, అధికారం అనుభవించి ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. ఇవ్వాల్టికి రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. నేను వైఎస్ఆర్ బిడ్డ.. పులి బిడ్డ. నా గుండెలో దమ్ముంది. న్యాయం కోసం ఎంపీగా పోటీ చేస్తున్నా. మళ్ళీ నిందితుడికి ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం. మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారో



కడప గడ్డ ప్రజలు ఆలోచన చేయాలి. నేను పుట్టింది ఇక్కడే...ఇది నా గడ్డ. ఇక్కడే ఉంట.. ప్రజా సేవ చేస్తా అని' వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కడప ఎంపీగా అనాడు వైఎస్ఆర్ పని చేశాడు. వైఎస్ వివేకా కూడా ఎంపీగా గెలిచారు. ఇప్పుడు వైఎస్ఆర్ బిడ్డ కడప ఎంపీగా పోటీకి దిగింది. వైఎస్ వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి. హత్య జరిగిన సమయంలో మాకు ఈ విషయం తెలియదు. సీబీఐ ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చింది. అన్ని ఆధారాలు అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని చెబుతున్నాయి. అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సీబీఐకి సహకరించకుండా అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారు అని' తేల్చి చెప్పారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

**బచ్చన్నపేట వెలుతురు మే 01:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పార్లమెంటు పరిధిలోని బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రోడ్లలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే రాజలింగం గౌడ్,



భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ భవానీ రెడ్డి, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయాలి

### 138వ మేడే సందర్భంగా ఐఎఫ్‌టియు అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, మే డే సదస్సు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రం క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో 138 వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించి అనంతరం మేడే సదస్సు జిల్లా నాయకులు మల్లేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా హాయ్ ఎఫ్ టు యుజిల్లా ప్రధాన కార్యదర్శి వై. గీత మాట్లాడుతూ..... నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమల మూతపడి కార్మికుల బజార్నపడి కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువై కోర్టు తీర్పులను పక్కనపెట్టి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు వడిగట్టిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. కులం పేరుతో మతం పేరుతో రాముడు దేవుడి మందిరాల పేరుతో ప్రజల్ని




మరొకసారి మోసం చేయడానికి అనేక మాయ మాటలు చెబుతూ మన ముందుకు వస్తున్నారు ఇలాంటి మోసపూరితమైన బిజెపి నరేంద్ర మోడీ మాటలు ప్రజలు కార్మికులు రైతులు నమ్మవద్దని అన్నారు.
దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను శ్రమజీవుల మధ్య ఐక్యత పై దాడి చేస్తుందన్నారు కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రవేటీకరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలపై మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు గోపాల్ శ్రీకాంత్ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు రాములు బసిరెడ్డి సత్తయ్య ప్రభావతి లక్ష్మమ్మ వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మోసాలు చేయడమే చంద్రబాబు నైజం

### బాబుకు ఓటేస్తే పథకాలకు మంగళం పాడినట్లే
### ఈ ఓటు మీ తలరాతు మార్చేదని సూచన
### బొబ్బిలిలో బెల్లానకు మద్దతుగా జగన్ రోడ్ షో



**విజయనగరం,మే1(వెలుతురు):** కుర్చీలు లాక్కోవడం, వెన్నుపోటు పొడవడం, మోసం చేయడం, మనషుల్ని చంపేయడం.. ఇదే చంద్రబాబు రాజకీయమని, అలాంటి చంద్రబాబుకి ఓటేయమని అడిగే అర్హత ఎక్కడ ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. బుధవారం ఉదయం బొబ్బిలి మెయిన్ రోడ్ సెంటర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని సీఎం జగన్ ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటేస్తే పథకాల కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాల ముగింపు. మళ్లీ మోసపోవడం ఖాయం. ఈ ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకు నేందుకు వేసే ఓటు కాదు.. ఈ ఓటుతో మీ తలరాతలు మారుతాయి. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించేవే ఈ ఎన్నికలు. పథకాల కొనసాగింపును నిర్ణయించేవి ఈ ఎన్నికలు.. చంద్రబాబు మాటలు ఆయన దిగజారుడుతనాన్ని



తెలియజేస్తున్నాయి. అయ్యా చంద్రబాబూ.. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్, ఆ మహానేతకు వచ్చిన ప్రజాదరణను ఓర్వలేక అసెంబ్లీ సాక్షిగా 'నువ్వు ఆ గాలిలోనే కలిసిపోతావ్' అని అన్నమాటల్నినేను మరిచిపోలేను. నాడు నా తండ్రిని, నేడు నన్నూ.. ఈ ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనలేక నువ్వు మాట్లాడే మాటలు.. నీ నేర ప్రవృత్తికి అద్దం పడుతున్నాయి. బాబు మెంటల్ హెల్త్ ఏ స్థాయిలో ఉందో ప్రజలంతా అర్థం చేసుకోవాలి. కానీ, చంద్రబాబు అనుకుంటే జగన్ చనిపోడు.. జగన్‌ను ప్రజలే రక్షించుకుంటారు. అవ్వాతాలు, అక్కాచెల్లెమ్మల ప్రార్థనలు, దీవెనలే నాకు శ్రీరామరక్ష.వలంటీర్ల ద్వారా మళ్లీ సంక్షేమం కొనసాగాలన్నా, వైద్యం ఆరోగ్య సేవలు.. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలన్నా.. ఫ్యాన్ గుర్తును రెండుసార్లు నొక్కాలి. 175కి 175 ఎమ్మెల్యే స్థానాలు, 25 ఎంపీ స్థానాలు వైఎస్సార్‌సీపీకే రావాలి. దేశంలో ఎన్నడూ జరగని విధంగా, రాష్ట్రంలో మునుపెన్నడూ చూడని రీతిలో 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాలు.. మొత్తం రెండొందల స్థానాలకు ఏకంగా 100 స్థానాలు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు పోటీకి దిగుతున్నారు. సామాజిక న్యాయం ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోండి. వైఎస్సార్‌సీపీ తరఫున బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎస్. వెంకట చిన అప్పలనాయుడు పోటీ చేస్తున్నారు. ఆయన్ని గెలిపించి సామాజిక న్యాయాన్ని గెలిపించాలి. విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

# జగన్ పాలన నుంచి విముక్తే నా లక్ష్యం

### కూటమి ప్రభుత్వంతో బంగారబాట వేస్తాం
### మళ్లీ అధికారంలోకి వస్తే ఉన్న భూములు లాక్కుంటారు
### మండిపేట ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్

**అంబేద్కర్ కోనసీమ,మే1(వెలుతురు):** మన అభిమాన హీరో చిరంజీవినే అవమానించిన జగన్ ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ దుర్మార్గ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే తన బలమైన లక్ష్యమని జనసేన పవన్‌కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతు నష్టాల్లో ఉన్నాడని.. గంజాయి పండించే వైకాపా నేతలు లాభాల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ద్వారంపూడి కుటుంబం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. దశాబ్దం నుంచి తనను చాలా రకాలుగా ఇబ్బందిపెట్టారని.. ప్రజాసంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉండాలి. ప్రధానిగా మోదీ ఉన్నందున పాస్‌పోర్టుపై ఆయన ఫొటో లేదే అని అన్నారు. వైకాపాకు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాలిలో దీపమే. మన ఆస్తి పత్రాలపై జగన్ హక్కు ఏంటని నిలదీయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గంజాయి గూండాలను ఉక్కు పాదంతో నలిపేస్తాం. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం. వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందిస్తాం. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం. దళారుల దోపిడీ అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపడతాం. సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను పంచాయతీలకే కేటాయిస్తాం. ప్రతిపక్షం కూడా



లేకుండా కూటమి పార్టీలను గెలిపించాలని పవన్ కోరారు. బుధవారం మండపేట బహిరంగ సభలో జనసేనాని మాట్లాడుతూ... ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని.. రైతాంగానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా పంచాయతీలకు కేటాయిస్తామన్నారు. పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. జగన్ నాయకత్వంలో ద్వారంపూడి కుటుంబం రాష్ట్ర సంపదను దోచేస్తుందని ఆరోపించారు. 2014లో టీడీపీ, బీజేపీకి జనసేన మద్దతు ఇవ్వటం వల్ల ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. కులాల్ని దాటి వెళ్ళకపోతే రాష్ట్రం నాశనం అయిపోతుందన్నారు. తోట త్రిమూర్తులు, పిల్లి బోస్‌లు రాజకీయ శత్రువులని.. ఇప్పుడు రాజకీయ అవసరాలు కోసం కలిసిపోయారన్నారు. తోట త్రిమూర్తులు జనసేనలోకి రావటం లేదని స్పష్టం చేశారు. ద్రాక్షారామలో కాపు కళ్యాణమండపం నిర్మాణం చేపడతామని చెప్పి.. స్థలం కాజేసి రెండేళ్లుగా కళ్యాణమండపం నిర్మించలేదన్నారు. ఏపీని జగన్ పాలన నుంచి విముక్తి చేయాలన్నారు. గంజాయి పండించే వైసీపీ నేతలు లాభాల్లో ఉన్నారన్నారు. మూడు వేల మంది కౌలు రైతులు చనిపోయారని.. పంట నష్టం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 920 కోట్లు నష్టపోయారని తెలిపారు. మండపేట నియోజకవర్గంలో నాలుగు ఇసుక రీచ్‌లు నుంచి జగన్ నెలకు రూ.10 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. క్లాస్ వార్ అంటున్న జగన్ అందరి సంపద దోచుకుంటున్నారన్నారు. ధైర్యం లేని సమాజం చచ్చిపోతుందన్నారు. ద్వారంపూడి, తోట త్రిమూర్తులు మండపేటలో ఒక స్కూల్ మూయించివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో ఉంటే ఒక్కొక్కరిని తొక్కి నారతీసేస్తా' అంటూ జనసేన అధినేత పవన్ హెచ్చరించారు.

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం

### భూములు గుంజుకునే దుష్ట ఆలోచన చంద్రబాబుదే
### జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలకు తెలుసు
### భూమిమీద హక్కుల కోసమే రీ సర్వే చేయించా
### చంద్రబాబుకు ఓటేస్తే మోసపోవడం ఖాయం
### పాయకరావు పేట సభలో సిఎం జగన్

**అనకాపల్లి,మే1(వెలుతురు):** ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై కూడా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ.. భూములు తీసుకునే వాడు కాదు. భూములపై సర్వహక్కులు కల్పించడమే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్.. భూములపై సమగ్ర సర్వే చేయించి.. వారికే హక్కులు కల్పిస్తున్నామని సీఎం జగన్ అన్నారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అసలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి బాబుకు తెలుసా?. మీ భూముల మీద మీకు సర్వహక్కులూ కల్పించడమే ఈ యాక్ట్ ఉద్దేశ్యం. 100 సంవత్సరాల క్రితం బ్రిటిషర్లు ఉన్నప్పుడు సర్వే జరిగింది. ఆ తర్వాత సర్వే జరగలేదు. గ్రామ సచివాలయాల్లో 15 వేల సర్వేయర్లను పెట్టించి ఇలా సర్వే గతంలో ఎవ్వరూ చేయించలేదు. ఆ సర్వే లేక భూములన్నీ సబ్ డివిజన్ జరక్క, భూముల కొలతలు సరిగ్గా లేక అమ్ముకోడానికి కొనుక్కోడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోర్టుల చుట్టూ, రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతూ, డబ్బులు ఇచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి మార్చాలి అని ప్రతి ఒక్కరి భూమి మీద సంపూర్ణ హక్కు ఇవ్వాలని ప్రతి గ్రామంలో రీ సర్వే చేయించాం' అని సీఎం వివరించారు. వాళ్ల భూముల మీద సర్వ హక్కులూ వాళ్లకి ఇవ్వడానికి బౌండరీస్ నాటించి, రికార్డులన్నీ అప్డేట్ చేసి ఆ పత్రాలన్నీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ రైతులకు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఇంత గొప్ప కార్యక్రమానికి చేతనైతే మద్దతు పలకాలి కానీ దాని మీద కూడా దుష్ప్రచారాలు జరుగుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు, బాబు మోసాలకు మధ్య జరిగే యుద్ధం ఇది. మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది, విలువలకు, విశ్వసనీయతకు ఓటేయడానికి మీరంతా సిద్ధమేనా?. చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోవడమే. ఎన్నికల్లో మీరు వేసే ఓటే పేదల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. 59 నెలల్లో విప్లవాత్మక పాలన చేయడంతో చంద్రబాబుకు మన మీద పిచ్చి కోపం వస్తోంది. మీ జగన్ మంచి చేశాడని చంద్రబాబుకు కోపమొస్తుందని సీఎం జగన్ ధ్వజమెత్తారు. అవ్వాతాతలకు ఇంటివద్దే పెన్షన్ ఇవ్వడం విప్లవం అవునా?కాదా?. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం విప్లవాత్మక మార్పు. ఉన్నత చదువుల కోసం విద్యాదీవెన, వసతి దీవెన.. పిల్లలను బడులకు పంపే తల్లులకు అమ్మఒడి పథకం.. అక్కా చె÷-లెమ్మల కోసం ఆసరా, చేయూత, సున్నావడ్డీ.. 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్కా చె÷-లెమ్మల పేరుపై రిజిస్ట్రేషన్.. మహిళల రక్షణ కోసం దిశా యాప్ తీసుకొచ్చాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. రైతన్నకు తోడుగా పెట్టుబడి సాయం విప్లవాత్మక మార్పు. పగటిపూటే 9 గంటల పాటు ఉచిత విద్యుత్ విప్లవాత్మక మార్పు. సకాలంలోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ విలేజ్ క్లినిక్ విప్లవాత్మక మార్పు. ఫ్యామిలీ డాక్టర్ విప్లవాత్మక మార్పు. పేషెంట్



విశ్రాంతి సమయంలో ఆర్థిక సాయం విప్లవాత్మక సాయం. గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్తూ గ్రామ, వార్డు సచివాలయాలు. వాలంటీర్ వ్యవస్థతో పౌర సేవలందిస్తున్నాం' అని సీఎం చెప్పారు. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేయడం ఓ విప్లవం. అబద్దాలు, మోసాలకు చంద్రబాబు రెక్కలు కడుతున్నాడు. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా?. పేదల పక్షాన మీ బిడ్డ జగన్ నిలబడ్డాడు. చంద్రబాబు పక్షాన దత్తపుత్రుడు, ఎల్లో మీడియా, కుట్రలు.. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలతో పెన్షన్‌ను అడ్డుకున్నాడు. 14 ఏళ్లలో బాబు ఏనాడూ అవ్వాతాతలను పట్టించుకోలేదని అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు. మీ ఓటు.. ఐదేళ్ల భవిష్యత్..వంచనతో బాబు.. మంచితో జగన్ ఎన్నికలకు వెళ్తున్నాం. జగన్‌కు ఓటేస్తే.. సంక్షేమ పథకాలు కొనసాగింపు..బాబుకు ఓటేస్తే.. పథకాలు ముగింపే.బాబును నమ్మడమంటే కొండ చిలువ నోట్లో తల పెట్టడమే. చంద్రబాబు వంచన చేస్తే.. మీ జగన్ మంచి చేశాడు' అని సీఎం పేర్కొన్నారు.ఏపీలో వైసీపీహయాంలో విప్లవాత్మక పాలన కొనసాగించామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చామని, నాడు నేడు విద్యా కానుక, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం, పిల్లల చేతిలో ట్యాబ్‌లు, తరగతి గదిలో డిజిటల్ బోధన, ఫీజు రియింబర్స్‌మెంట్, 93 శాతం విద్యా దీవెన విద్యావసతి కింద సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 25 లక్షలు పెంచామని తెలిపారు. అమ్మ ఒడి పథకాన్ని గతంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళలకు సున్నా వడ్డీ రుణాలు అందించామని తెలిపారు. రైతన్నకు పెట్టుబడి సాయం, రైతు బరోసా కేంద్రాల ద్వారా చేయూతను అందిస్తున్నామని చెప్పారు. ఎక్కడా వివక్ష లేకుండా నేరుగా బటన్ నొక్కడం ద్వారా నగదును పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు రూ. 2.70 లక్షల కోట్లను అందించామని వివరించారు.చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోతామని పేర్కొన్నారు. ప్రజల తరుపున ఒక్కరినే యుద్ధం చేస్తున్నానని తెలిపారు. ల్యాండ్ అండ్ టైటిల్‌యాక్ట్పై చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com